శ్రీ చెన్నకేశవసహాయం.

శృంగారకరుణాదైన్య రౌద్రరస ప్రాధాన్యంబైన

మిత్రవిందాపరిణయనాటకము.

ఇది

గుంటూరుజిల్లా పల్నాడుతాలూకా మాచర్లగ్రామనివాసుండును

సంగీత సాహిత్యవిద్యా విశారదుండునగు

బ్రహ్మశ్రీ సూరపరాజు వేంకటరమణకవిచే

రచియింపఁబడి

ఆకెళ్ళ సూర్యనారాయణశాస్త్రిచే

పరిశోధింపఁబడి,

నల్లగొండజిల్లా భువనగిరితాలూకాలో చేరిన చౌల్లేరుపుర దేశపాండ్యాయమక్తేదారు

భారద్వాజసగోత్రోద్భవులైన వ పటువారి యధికారములను పొందిన

మహారాజరాజశ్రీ

కాడేపల్లి లక్ష్మీనరసింహారావుగారికి

కృతి యీయఁబడి

ఏలూరు

మంజువాణీముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

1911.

ఈనాటకములో వచ్చెడు స్త్రీపురుషపాత్రలు.

స్త్రీపాత్రలు.

1 నటి.
2 వేశ్యస్త్రీ-శృంగారవతి.
3 మిత్రవింద-కథానాయిక.
4 కీరవాణి-మిత్రవింద చెలికత్తె.
5 మదనమాల-డిటో.

పురుషపాత్రలు.

1 నటుడు.
2 విందరాజు (మిత్రవింద) పెద్దన్న.
3 విందరాజు-భటుడు.
4 విందరాజు-మంత్రి (నర్మసచివుడు)
5 దుర్యోధనభటుడు (చండప్రతాపుడు)
6 ఆకాశవాణి (విష్కంభము)
7 అనువిందుడు (విందరాజుతమ్ముడు)
8 నారదుడు (దేవతాముని)
9 కృష్ణమూర్తి.
10 బలరాముడు (కృష్ణమూర్తి-అన్న)
11 సాత్యకి (కృష్ణమూర్తి-తమ్ముడు)
12 కృతవర్మ (కృష్ణమూర్తి స్నేహితుడు)
13 దుర్యోధనుడు (రాజరాజు)
14 దుశ్శాసనుడు (దుర్యోధనుని తమ్ముడు)
15 లక్ష్మణుడు (దుశ్శాసనునికొడుకు)
16 కర్ణుడు (దుర్యోధనుని ప్రాణమిత్రుడు)
17 మాళవరాజు
18 కోసలరాజు
19 కాశీరాజు
20 సాల్వరాజు
} వీరు దుర్యోధనపక్షమువారు.
21 కేకయరాజు
22 సృంజయరాజు
23 కర్ణాటరాజు
24 మత్స్యరాజు
} వీరు కృష్ణుని పక్షమువారు.
25 వ్యాసమహర్షి.

మిశ్రవింశాధికరణ సారము.

[illegible]

[illegible]

౮౦. (1) [illegible]
(2) [illegible]
[illegible]
[illegible]

[illegible]

౮౧ (1) [illegible]
[illegible]
[illegible]

౮౨ (2) [illegible]
[illegible]
[illegible]

[illegible]

౮౩ (1) [illegible] మిశ్రవింద [illegible]
అసంభావ్యము. [illegible]
మిశ్రవిందతో [illegible]

(2) మిశ్రవింద [illegible]
[illegible]
[illegible]
మిశ్రవింద [illegible]
శ్రవిందను మూర్ఛదేర్చుట. [illegible]
[illegible]
[illegible]

(3) మిశ్రవింద [illegible]
[illegible]
[illegible] శృంగారరసము.

(4) [illegible] మిశ్రవింద [illegible]
[illegible]
[illegible] ప్రధానము.

చతుర్థాంకము.

రం (1) మిత్రవిందాస్వయంవరప్రారంభమునకు విందానువిందులు మంత్రితోనాలోచించుట, గర్గముని సమాగమము. గర్గముని విందానువిందులతో సంభాషించుట, ఇది హాస్యరసప్రధానము.

(2) మిత్రవింద కృష్ణునిం గూర్చి పరితాపించుట దైన్యరసము. మదనమాల కీరవాణి యను చెలికత్తెలకు మిత్రవిందకు సంవాదము. శృంగారరసము. మిత్రవిందతన పటంబుతో కీరవాణియను చెలికత్తెను కృష్ణమూర్తిదగ్గరకు పంపుట.

(3) శ్రీకృష్ణునికోర్టు. శ్రీకృష్ణునకుమంత్రికి సంవాదము. శ్రీకృష్ణుడు మంత్రితో తనకు దక్షిణబాహు భుజనేత్రంబులదురుచుండెనని చెప్పుట. దానికి మంత్రి సదుత్తరంబిచ్చుట, ఆశ్చర్యరసము.


4 కృష్ణునికడకు కీరవాణియను మిత్రవిందదాసి ప్రవేశించుట. కీరవాణికిని కృష్ణునకును సంభాషణము. కీరవాణి మిత్రవిందపటంబు కృష్ణునకుచూపించి మిత్రవిందసోయగంబు మిక్కిలిచెప్పుట శృంగారరసము. కృష్ణుండు సంతోషించి స్వయంవరమునకువచ్చెదనని కీరవాణితో చెప్పుట, కరుణారస ప్రాధాన్యము.

పంచమాంకము.

రం (1) శ్రీకృష్ణుని పటంబుతో కీరవాణి మిత్రవిందకడకువచ్చి పటంబుచూపుట. పటంబుజూచి మిత్రవింద కృష్ణుని వర్ణించుట.

(2) అవంతీనగరము. కృష్ణసాత్యకి దుర్యోధన ప్రభృతిరాజులు గొప్ప ఉద్దాలమేడ మిత్రవిందను శృంగారించి చెలులుసభామధ్యంబున నిల్పుట. ఆసమయంబునందు కృష్ణమూర్తి మోహంబునొంది మిత్రవిందనువర్ణించుట శృంగారరసము మిత్రవింద సఖులను చూచి సభాసదులనామంబులు చెప్పుమని చెలులనడుగుట. చెలికత్తెలు దుర్యోధన కృష్ణ ప్రభృతినృపశేఖరుల పేరుపేరుచూపించుట. దుశ్శాసనపుత్రుండగు లక్ష్మణకుమారుండు మిత్రవిందనుపట్టబోవుట. మిత్రవిందలక్ష్మణ కుమారుల సంవాదము. మిత్రవిందలక్ష్మణుని తృణీకరించి మాట్లాడుటరౌద్ర దైన్యరసములు. ఆసమయంబున లక్ష్మణానువింద దుశ్శాసన కృపవర్మ కర్ణ సాత్యకి ప్రముఖులకు యుద్ధంబుజరుగుట మహారౌద్రరసము. వ్యాసమహర్షి ప్రవేశము. వ్యాసుండు కృష్ణమూర్తిని వర్ణించి మిత్రవిందకు కృష్ణుండేవరుండగునని అందరికిచెప్పుట, శాంతరసము. మిత్రవిందకృష్ణునివరించి పుష్పమాలకంఠమునందు వేయుట శృంగారరసము.

(3) మిత్రవిందావివాహము. విందానువిందులు కృష్ణునివేడి యనేక కట్నంబులతో మిత్రవిందాసహితముగ సాగదోలుట.




శ్రీచెన్నకేశవసహాయము.

మిత్రవిందా పరిణయనాటకము.



నాంది.



రాజద్ధరణీతనూజముఖరాజీవంబు స్వాస్యాబ్జుని
ర్జైర న్వంకగొసంగ నేత్రరవినిర్జైనొప్పగా జూపి త
న్నారిప్రాంజలిజేసి కూరిమెద జెందద్జేయు చొల్లేరు సీ
తారామప్రభుఁడేలుగావుత మహోద్యత్కీర్తి
మమ్మొప్పుడున్.

సీతా స్తవము.

చ. నుతగుణవ్రాత హేమమణిభూతనరూపసమేత సర్వస
మ్మతమతభూత దుర్భవసమూజపయోనిధిపోత స్వర్గపదా
శ్రితజనమాత నిర్జితవిశిష్టబలిష్టకిరాత యిందిరా
ప్రతినిధిజాత సీత సుకృపన్మనుఁబ్రోవుత నెల్లభంగులన్. 2

(నాద్యంతంబున సూత్రధారుండు రంగస్థలంబుఁజొచ్చి ప్రాంజలియొనర్చి నవ్వుమొగంబుతో)

సూ—సీ. పరమవిద్యాపరంపర బృహస్పతి బోలి,
కరము మించెడు భూమిఖచరులార!
పృథుతరశౌర్య సంపద నర్జుని గేలి,
వసుధ నేలెడి రాజవర్యులార!
యతులిత భూరి భాగ్యత గుచేలుని మించి,
పొలుపు గాంచెడు వైశ్యపుత్రులార!
భూరిధాన్యవిభూతి భగారీశ్వరునిసల్పి,
ప్రీతి దేలెడు పాదజాతులార!

గీ. దేవ మీఱంగ నేను పండితుడ కాను
కవిని గాన లసద్గానఘనుడగాను
కాకపోయిన నొక నాటకంబు నాడ
బూనినాడను కరుణించికాంపుమయ్య. 3

(అనియంతకంతకు డెందంబునానందంబు చిందులుత్రొక్క)
ఎందుకుసందియంబు? నేనాడదొడఁగొన్న నాటకంబువిఘ్నంబుగాకుం
డునటుల రక్షించుగలవాఁడా చొల్లేరుసౌధాగ్రసంచారుడగు సీతా
రామచంద్రుడే కలం డొక్కమాట వేడుకొనియెద (నని)

1. బేహాగ్—ఆదితాళము.

వందనమిహశౌరి హరి హరి మందరధరధారి।
నతజనచందనశంకరవందనమూమక బృందావనవిహారి॥ వం॥
నవతులసీమాలా।గోకుల। భవనహేమచేలా।
గాధిజసవనావన సత్యవిజీవనదుర్భవపారిధికీలా॥ వం॥
సారసదళనేత్రావార్షిక నీరదనిభగాత్ర పాలితా।
నారదశారద నీదరపాండురభూరియశశ్చిత్ర॥ వం॥
స్ఫారసద్గుణరంహతాడేపలి లక్ష్మీనృసింహా।
రాయార్చితచొల్లేరుపురీనిలయా యతిరఘుసింహా॥ వం॥

(అని కొంతసేపూరకుండి ప్రతిశిరవంకజూచి శిరఃకంపం బొన
ర్చి బిగ్గరగా) ఓసి! ప్రేయసీ! నీయొడలసింగారంబు కడచేసికొని
వడివడిగా నియ్యెడకురమ్ము, వచ్చుచో తేనెలూరుగానంబుతో వీన
యానునిబాడుకొమ్ము ఏదినీగానసాహిత్య విద్యాకౌశలంబు చెవు
లారవినియెద.

నటి— (మంతనంబున సంతసింపుచు హసన్ముఖియై)

2. శుద్ధకాంభోజి—రూపకం.

రాధికాలోలా। సురనాథపాలచేలజితకర్బుర॥ రా॥
మోదంబుననినునమ్మితిరారా। దయ। లేదనాపైనందకుమారా।

యురి! సాధనమధుసూదననేనీదరిజేరితినీ మృదుపాదంబులు నాయాత్మ దలకాదనకను మోపరహరి॥ రా॥

నీవేధారవనినమ్మితిశౌరి! గారీ! వరపూజితమురవైరి! సద్భావముతోననీదరి జోవృముకమలా వరశరధీ! వలయితసదనాకవిజీవన నతపావనహరి॥ రా॥

దాసజనుల జోవిచెదవటనీవనే, దోసిలిడితిదరి కన్గొనలేవు, వన! వానంబున నపకారముచేసిన కాకాసురుపైరోసంబున నిశితాస్త్రములేసిపిదప రక్షించిన॥ రా॥

వాసిగధరచోళ్లేరుపురమున! నీవాసముగదజూడగ సతతమున! లక్ష్మీసఖతాడేపల్లి లక్ష్మీనరసింహాభి ధకాఢ్యానుర హృత్పద్మస్థితకేసరిబలభరాసురహిత॥ రాధి॥

పరివర్జితమన్మనోగతిఖేదా! నాథా! భవత్పదంబులకు నమస్కరించుచున్నదాన.

సూ—పరివర్జితచే—నటీ! నటీ! చిరంజీవివై వర్ధిల్లుము. (అనియామో యాలోచించి) కాంతా! యీవచ్చినమహాజనపుంగవులిచ్చలో మెచ్చునట్లుకొంతహిందూస్తానితో భాషింపుము)

నటి—చిత్తమూలాగేనూట్లాడెద

3. హిందూస్తాని—టప్పాజల్వ

అప్నేకిస్వాస్తేముంఝెతలబ్ కియ్యాహూ । హాజరీమజ్లీస్కేదిల్కీఅరజుకహూ॥ అప్నే॥ బందానవాజ్ యిస్గరీబ్కేమారుజానునో- పుందాతరీకామేరాగానానుస్నేహైవునో॥ అప్నే॥ ఆజ్ యేక్నాటక్కలియ్యేఅప్నేయీరాద్హై। తేజుసెఖేల్కేకమన్తామేరేదిల్పేహై॥ హర్ వఖ్తులక్ష్మీనారసింహా రాయునాంసఖ పర్వర్ధిగార్సెల్లేటి సీతాపతిదేగానుఖీ. అప్నే॥

అజీఖావిన్ద్ అఫ్మేరెలియ్యే యాందుపర్మాయతగ్ పిడిల్వాకీ్మనీ వీణాగానవివోదెక్మెముఝెమన్నాఆనందుపాయిధి అయిసేహాలత్ మేఆప్కేహుకుంతామీల్కర్నావడా అయిందాక్యా యిర్షాదుయిన్

జిగేపర్ బెంచి కుర్చి పర్నీచర్ రోష్నీ మా జూద్ హై । క్యావ ఝాఅహె లెమజ్లీ సీత్రపిఫావురీ కెంకర్‌హు వాహై మాలుంకర్నా చ హాతీహుం (అనువాక్యంబులుకర్ణా నందంబులు సేయుబిగ్గరగా.)

సూ—కప్పురగంధి నిప్పు డొప్పుగావలికెడు పలుకులకు నాడెందబా నందంబొందియున్నయది. మనమీరాత్రి యొక్క యపూర్వనాటకంబు ప్రదర్శించెదమని యీసుహోజనపుంగవు లెఱిఁగించి యున్నవారలు. వారలకింపుసొంపుకన్పింపసేయు తెరంగునీసొమ్ము నిన మ్మియున్నవాఁడ కొమ్మా! బంగరుబొమ్మా!

ఉ. ఇయ్యెడ సత్కవీశ్వరు లంహీన యశస్కరులైన పండితు
ల్నెయ్యమలర్ప గాయకులనేకులు వచ్చిరి పేశలోక్తులు
న్దియ్యని మాటలున్మిగులఁ దేటగు నర్థముగల్గు నాటకం
బియ్యెడ లన్ప్రదర్శనమహేయగతి న్వెస సేయు సుందరీ ! 4

బోటి! నేటిజేయి నాడిననాటకమే పూటపూట నోటులేక చూచుటకీ యెల్లర యుల్లంబులు పల్లవించునట్లు సేయుము. నీజాణతనంబును నీయొద్ద విద్దెగరచినవారల బుద్ధికౌశలంబులే గనుంగొని యెద.

నటి—పండితకుమారా మీరాజ్ఞాపించిన నాటకంబెయ్యదియో తెలి యదయ్యె తెలిపినదియే ప్రదర్శింపించెద.

సూ—(అనిన గొంతసేపూరకుండి ప్రకాశముగా)

సీ. శ్రీమద్భువనగిరిశ్రీసీమస్థనూతన
లేఖకాపురము చొక్కిల్లెరు పురము
శబ్దశాస్త్రాదిశాస్త్రజ్ఞాన విద్వత్కు
మారభాసురము చొక్కిల్లెరు పురము
లాలిత నవరసాలంకార విత్కవి
వారబంధురము చొక్కిల్లెరు పురము
నిత్యసంగీత సాహిత్య విద్యారంభ
కారణాదరము చొక్కిల్లెరు పురము

గీ. యిట్టిపురమున కాపురంబలరు వారు
యెలమివైదిక లౌకికంబెఱుగు వారు
యమిత ధనధాన్య సంపదలలరు వారు
పసుపుకలవారు శ్రీతాడేపల్లివారు. 5

శా. ఆతాడేపలి వంశవార్ధి శశియైయానంద సంధాయియై
ఖ్యాతిన్జెందెను వెంకటాచలము విద్యన్ రెండవ బ్రహ్మయై
పాతివ్రత్యమునం ధరుంధతి యనన్వాటిల్లు బాపమ్మతో
జేతోజాతుని కేళిగూడి గనియెన్జెన్నొప్పు దాసాహ్వయున్. 6

సీ. ఆమంత్రిశేఖ రుండలరి వ్రాసిన వ్రాత
లాణిముత్యంబులు గ్రేణిసేయు
ఆముమాత్యోత్తముండలతి బన్నినయుక్తి
యాయుగంధరునైన నలతపెట్టు
ఆప్రధానాగ్రణి యధికార మొనరించు
నేరుపింద్రునినైన నేరుదూరముంచు
ఆ నియోగియొనర్చు దీనపోషణ లెల్ల
శ్రీవిష్ణునకైన నుచిత మొసగు

గీ. నాయనయొనర్చు స్నాన సంధ్యాది విధులు
బ్రహ్మకైనను మదిదృప్తి పఱపు చుండు
నాసుగుణశాలి యెఱుగు విద్యాబలంబు
దేవతాచార్యు నయిననుధిక్కరించు. 7

సీ. ఎలమి విప్రులకన్న మింటిలో బెట్టినా
నెలకైన నాకలి కలుగ బోదు
పూని వేడుకతోడ దానంబొసంగినా
యెవ్వరి యాచించ రేటి దాక
యిచ్చెద ననుచువ్రాయించినా నదిశిలా
క్షరశాసనంబయి జరుగు చుండు

కానిమ్మనుచు శిరః♦కంపంబు చేసినా
నదిమనో భల్లమై♦మెదలుచుండు

గీ. కన్ను లాగి విప్పి చూచెనా♦కఠిన శత్రు
జాలమయినను బింకము♦ల్జారి యుండు
రట్టి దాసయ్య మంత్రికీ♦డైన వార
లీయుగంబున గలరె మహీస్థలమున. 8

శా. తీయనాత్రిని ముదంబు నన్జనులు మహక్షేత్రదారు వా దేశ పాం
డ్యాయంచు న్గాలకర్ణియంచును బెసన్హాద్గో మొకద్దంజ్జటం
చాయావేళల నెన్నుచుండగ హితంబై దోపనుద్యోగమం 9
దేయాక్షేపణ జెందనీక మెలగెన్హెచ్చైన సత్యంబునన్.

ఉ. తండ్రి తరంబుకంటె ఘనధార్మికుడై ఘనకీర్తి దిక్కుల
న్నిండ్రిలవైరి భంజన రతిన్దన కెవ్వరు నీడులేకవె
క్కండ్ర ధరా సురోత్తములకు కాంచన రౌప్యముఖాదిదానము
లుండ్రిలకిచ్చి బ్రోచె రతికోవిదు డాయన నెన్నశక్యమే. 10

క. పమ్మతితోడుత మహాల
క్ష్మమ్మ వధూమణిని సత్య♦శౌచస్థితిధా
మమ్మయిగు వెంకటల
క్ష్మమ్మాదుల బెండ్లియాడెనతిసుందరులన్. 11

ఉ. ఆమహ లక్ష్మమాంబ పతియం దతిభక్తిజెలంగ సీతము
నాత్రిముని గొల్చురీతి నిక♦రంబలరార పతిన్భజించుచు
నోమలగాత్రియై యువతికోటి నుతింప జరించెసద్గుణ
స్తోమము శౌచశీలములు♦సొంపు నిలుంపులు చూచిమెచ్చగన్. 12

సీ. అత్యంత పతిభక్తి ననసూయ యనవచ్చు
శుచినరుంధతి కీడుగా నెన్న వచ్చు
వితతక్షమకు చంద్రమతియని యనవచ్చు
చెల్వమందున రతి♦జెప్పవచ్చు

చిరధనంబునను లక్ష్మికి సాటియనవచ్చు
భోగమందున శచికిఁబోల్పవచ్చు
వాక్సామ్య వృత్తినిఁ వాణియనఁగ వచ్చు
గురుకాంతి గౌరితోఁ గూర్పవచ్చు

గీ. ననఁగ షడ్గుణ యుక్తయై యతిథి జనుల
కన్నపానాదు లొసగుచుఁ నలరు చుండు
కుంతలాకార రోలంబకగుణ కదంబ
లాలితనితంబ శ్రీమహాలక్ష్మమాంబ. 13

క. కరకీర్తియాసఖీమణి
గరమనుదుగ గూడికాంచెఁ కతినారిచమూ
నరసింహునివరలక్ష్మి
నరసింహరాయు సుకవినాయక గేయున్. 14

శా. ఆ లక్ష్మీ నరసింహరాయు డొగి బాల్యంబందె చౌషష్టివి
ద్యాలంబుండయి తండ్రిసేయబడు కార్యంబు ల్వెసన్దీర్పగా
నీలాజాలముగా కచ్చే హరులకు నిత్యంబు రాజొప్పుచు
జాలెమ్మేచ్చ నృపాలసత్ప్రభల భాస్వద్దీప్తి మాటాడఁగన్. 15

సీ. పోలువుగానే మంత్రిభోజన సమయంబు
విప్ర సంకీర్ణమై వెలయు చుండు
సరవితోనే గుణశాలి సద్ధామంబు
బంధు సంకీర్ణమై బరగు చుండు
వేడ్కతోనే ధర్మవిధుని పర్యంకంబు
పుత్ర సంకీర్ణమై పొల్చు చుండు
వరుసతోనే ధైర్యవంతుని సద్బుద్ధి
ధర్మ సంకీర్ణమై దనరు చుండు
గీ. నెలమినేమేటి ధనశాలలలి జెలంగ
ద్రవ్యసంకీర్ణమై మహోత్కలిక మించు

పఱగ నెవని హజారంబు వగలు తేయు
కూరసంకీర్ణమై జన స్తుతుల గాంచు. 16

సీ. తనకరపాళిన య్యాన ప్రకాశము జేసి
విబుధులకోరికె ల్వేడ్క దీర్ప
తనరాజ ధర్మము త్కలిక నిరూపించి
పరచక్రరాజికి భయము సూప
తనశీతలస్వభావని యతిపైకొని
పాంథసందోహంబు పఱగ బెంప
తనపుష్కర విహార ధారాళపద్ధతి
చూపరపెండుకు చోద్యమొసగ

గీ. తనదు చెల్వంబు గుణపత్ని దవిలిమెచ్చ
తనభవమునకు జనకుడిం పెనసి బొంగ
రమ్యగతిలక్ష్మి నరసింహ రాయచంద్రు
డలరెసత్కవి నికరకేమయ్యారె యనగ. 17

మ. హరిభోగంబు ధనుంజయప్రభయు ధర్మాసూన సత్యంబు ధు
ర్భరనై ఉత్పలి ధైర్యమున్వరుణ శుంభత్సౌర్య మాయుంజనీ
వరపోల్పద్యర్వల మున్గుబేరధనము న్భర్గాభ సద్భాతియు
స్థరలక్ష్మి నరసింహరాయుడు గోనెసద్గ తత్కృపాపాత్రుఁడై.

సీ. తనతుపాకిగభిల్లను మోత వైరిక
ర్ణద్వారములు బధిరంబు జొన్ప
తనదానధారావితానంబు వంకలై
బఅగి కాల్వ డగాక పాఱుచుండ
తనయుక్తివార్తకెంతయు నర్థమొగి చేసి
కొనలేక భూపాలు రెనసి యడుగ
తనధైర్యమహిమకు మొన యిక్ష్వాకనుభాను
లొగిలఁడాయి తొలంగి యూరకుండ

గీ. తనముఖాబ్జము గనుఁగొన్న చెనటు లయిన
మంచిమాటల మించి మన్నించిపోవ
క్షితినిచొక్కటి సుందులక్ష్మీనృసింహ
రాయునకు సాటియే మంత్రిరాజియెల్ల. 19

ఉ. లాలితమూర్తి తాఁజేవలిరలక్ష్మీనృసింహ నియోగికీర్తి గో
పాలికికామపాలికి కరపాలికిపాండుర వర్ణచంద్రికా
పాలికిసర్వజాతి మృగరపాలికి వార్నిధిపాలికండ భూ
పాలికిహీరపాలి కవిరపాలికి తాఁకుచులిచ్చు నిత్యముఙ్. 20

ఉ. ఆతడు బీరకాంతుల మహాన్వయు సంభవుఁడంతమంత్రికిఙ్
కూతురికుండిన ప్రభునికూతురిగట్టులతేని కూర్మియా
కూతురిబోలినట్టు సుమకోమలియై తగుశ్యామలాంబికా
శీతకరాస్య బెండ్లియయెపతిమానసతి పెండ్లియా క్రియఙ్ 21

క. ఆరిద్దరెలమిగాంచిరి
కోరికలలరార ముద్దుకొడుకొక్కరుని
న్నారాకారునిసుజనా
ధారునిమృత్యుంజయాభిధానునిగరిమఙ్ 22

సీ. కల్వలచెలికానిగాంచుసంద్రముమాడ్కి
సరిజయింతుని గన్నశచి తెఱగున
నలకూబరునిగన్నయులకాధి పతిరీతి
లలినిమారునిగన్నలక్ష్మి తేవ
శరజన్ముఁగాంచిన శంకరుచందాన
గజముఖుకాంచినగౌరిభాతి
కరమొప్ప కృష్ణునిగాంచు నందుని పోల్కి
నమరేశ్వరునిగన్నయదితిలీల
గీ. యాంజనేయుని గాంచినయనిలునివలె
సరవి రఘురాముగన్న కౌసల్య గతిని

పేర్మి నర చేతులలో నుంచి పెంచుకొనుచు
మురయుచుండిరి యా వధూవరులు వేడ్క. 23

క. పతి చిత్తమరసి మెదలుచు
పతియే దైవంబటంచు పతిగతియంచు
న్పతియే భూషణమనుచును
నతివేడుక నుండు శ్యామలాంబ పతికడన్. 24

క. మృత్యుంజయరాయుం డా
న్నత్వముగా చదువుకొనుచు నార్యశ్రేణి
న్నిత్యంబుగొల్చి వారల
సత్యాశీర్వచన లబ్ధి జరియించు ధరన్. 25

క. ప్రేమించిన యాచార్యుం
డై మది కిమ్మతంబు చూపి యలరన్ లక్ష్మీ
రామప్రియము రెండవ
రామవిహారం బటంచు రహిచెప్పదగున్. 26

ఏవంవిధగుణగణ భూషణుండై తాడేపల్లి లక్ష్మీనరసింహరాయాగ్రే
సరుండొక్కనాడు.

సీ. ఆకెళ్ళ సూర్యనారాయణ శాస్త్రిశా
స్త్రప్రసంగములు జరుపుచుండ
జ్ఞాతులై శ్రీరామ రఘునాదుడును లక్ష్మినా
రాయణు లిద్దరు రహి జెలంగ
శ్యాలకుండై కీర్తి నలరిన వీరకా
యల రామారావు నేర్పులు ఘటింప
వేడ్క న్యాయమతు భాను వేంకటరాయుండు
మనసిచ్చి కూర్మి మాటలాడ,
గీ. రమ్యపతంగి నరసింహరావు కూర్మి
దారయ తాళే ప్రసంగముల్ జరుపుచుండ

శ్వశురుడౌ వెల్వడకుపంశజన్ముడగుచు
దనరు తిర్మలరాయుడుత్కళికనుండ. 27

చ. విలసిత గొల్లపూడి కులవేంకటరత్నము మేనమామయు
న్వలనుగ బొంగులూరు వరవంశ్యుడు వెంకటరాజయాహ్వయుం
డెలమి తదీయపౌత్రుడయి హెచ్చిన విఠలరావు మిత్రులై
పొలచియు సత్ప్రసంగములవార్ద్దులు పుచ్చుచునుండ వేడుకన్.

క. వారక గంగాధర శ్రీ
నారాయణ రాద్వికీలునర్మోక్తులచే
సారెకు స్వవ్యవహారము
శ్రీరమ్యత దెల్పుకూర్మి చిందులు త్రొక్కన్. 29

చ. సరసంబౌ కవితాచమత్కృతులకున్ స్వాంతంబు రంజిల్ల సుం
దరసంధాను కవీశ్వరుండు నయి చెంత న్సజ్జను ల్డరభా
స్వరత న్వెల్మలపూర్ని వాసియును కృష్ణయ్యాజినామంబిల
న్పరగన్వాయబు సత్ప్రసంగములు సంభత్ప్రీతితో సేయగన్.

క. వలనుగ రాజాశ్రితుడై
తేల దేవులపల్లివంశదీపకుడై వ
ర్థిలు రామకృష్ణయాఖ్యుం
డలరుచు మనమరసి మాటలాడుచు నుండెన్. 31

సీ. భాసుర దురుసుగా న్పల్లి శ్రీమదనంత,
రామయ్యగారు నిర్మలతనుండ
రహిరామడుగు శివరామయ్య సంతోష,
భరితుడై యొకపక్క పరిఢవిల్ల
కామరొప్పగను పరాంకుశము శేషాచార్య,
వర్యుడంచద్గతివలను మీఱ
కామించి నెల్లుట్ల రామసింగతి మైత్రి
నెరపుచు సద్గోష్ఠినియతి నుండ

గీ. మున్ను వంశోద్భవుండయి బుధుల జూచి
సంతసించెడు శ్రీమరద నంతరెడ్డి
భూరిగుణుడై జెలంగెడి సారబుద్ధ
రత్నరెడ్డియు సంతోషరాశిదేల. 32

కం. అగణితమగు సంపదచే
దగు రామిడి నరసిరెడ్డి దరోద్ధతుడై
మిగులు క్షణ శింగును సాం
పుగ మాటల నాడుకొనుచు పూర్ణత నుండన్. 33

క. లలినొప్పెడి లక్ష్మణశిం
గలకాచము చంద్రయాఖ్యలతి వేడుకతో
వలనుగ తమతమ కార్యము
లలరుచు చెప్పచును నుండ నాశ్చర్యముగన్. 34

క. నెయ్యమున పాక పద్ధతి
సయ్యన నలభీమ నృపులచక్కన సరి రా
నియ్యని పిల్లల మరి కో
టయ్యయు తనుగొల్పి మాటలాడుచు నుండన్. 35

సీ. వసుధ తాడేపలి వరరాజయాఖ్య ప్ర
ధాని యెవ్వని తండ్రి తండ్రి తండ్రి
ధరకవి పద్మనాభస్కర వేంకటాచల
ధార్మికుండే మంత్రి తండ్రి తండ్రి
నిస్తుల కీర్తి ప్రకాశస్సుడై చెల్వొందు
దాసయ్య వంతులే ధన్యు తండ్రి
రమ్యామృత్యుంజయ రాట్కౌశోత్తాగణి
కేయ మాత్యోత్తముండెలమి తండ్రి
గీ. యట్టి లక్ష్మీనృసింహరాయాగ్రగణ్యు
డాప్తబంధు ప్రముఖుల నెయ్యమునగూడి

యొక్క నాఁడు కుతూహలంబుప్పతిల్ల
యక్షనాటక మొకటిసేయుమనికోర. 36

ఇవ్విధంబున వజ్రవైఢూర్య గోమేధికేంద్ర నీలమరకత మాణిక్య ప్రభృతి రత్నఖచిత దేహళీ కవాటస్తంభ సంభృతంబై, నానావిధచిత్రపుత్రికావిలసితంబై, ఇంద్రుని వైజయంతంబు నిరస్కరించుసభామంటపంబున ననేక విద్వత్కవిపాఠక నటవిటగాయక దాసదాసీ వీరభటసంయుతుండై పేరోలగంబుండి యొక్కనాఁడు.

శా. మాచాప్లేరు రఘుప్రవీరు కృతియై మాధుర్యవాగ్జాలమై
శ్రీచెన్నొందెడి యక్షయుక్తి యుతమై శృంగారశయ్యాఢ్యమై
రాచల్మెచ్చెడి యొక్కనాటకము తోరంబొప్పఁగాఁ జెప్పుమా
నీచాతుర్యము దోఁపసత్కవివరా నేఁడంచు వాక్రుచ్చినన్ 37

సంతసించి తదీయ బహూకృత తాంబూల జాంబూనదాంబరాభరణాదికంబులు గ్రహించి

గీ. మిత్రవిందా సరోరుహపత్రనేత్ర
పరిణయము నాటకంబుగాఁ బ్రచురపరిచె
ధరణిసూరప రాడ్వేంకటరమణకవి
యుదియె నేఁడు ప్రదర్శింపుమబ్జవదన. 38

(అనిన దరహసిత వదనారవిందయై చేతులు జోడించి)

నటీ—నిజమునిజము! సరస కవితా చమత్కృతిచే పరిఢవిల్లుచున్న యీనాటకంబుండ నదియేదియో సెలవివ్వమనియిమ్ము కోరడము నాకెంత బుద్ధిమాంద్యంబుచూపట్టె, నిది ప్రథమ తప్పితంబుగా నెంచి క్షమావణ యొనర్ప కోరుచున్న దాన.

సూ—మంచిది నీవీసంశయం బుంచుకొనక నాటక ప్రదర్శనమునకు ముందు శరదాగమంబు వర్ణించు మేదినీ పోఁధత్వంబు కనుగొనియెద.

నటి—చిత్తమాలాగే వర్ణించెద.

సీ. మలినంబులేని నిర్మలవస్త్రమనమబ్బు
పోయిమిన్నెప్పుడు పొల్పుమీరు
గాలిపై పై పోక మాలిఖస్థలి బాసి
ఘనజాలమేకాల మునవడంగు
తెల్లని మేల్కట్లు దివ్వరుము త్తెములవ
నాకసంబున జుక్కలమరునెపుడు
నిర్మలచంద్రికా నిచయంబుతో చందురి
రేదినంబులలోన నింపుచూపు

గీ. హాలికులచే లవిత్రంబు లోలిజాచి
సరవిభయమొంది కలమాది సస్యపంక్తి
మించిమ్రొక్కెడు గతితబల్వంచు నెన్న
దట్టిశరదర్తువును నెన్న సౌనెనాట. 29

హిందుస్థాని—ఏకతాళము.

శరదర్తువర్ణన సేయుగ దరమౌనె సుందరరూపక।
యోసురలకునైనభూ సురులకునైన॥ శర॥
కరముమీర పండువెన్నెలగాయుచుండుదిక్కుల,
మురువుదోప మగలునాంగ్ర మద్దుగొందురు చెక్కుల॥ శర॥
నిర్మలంబౌజలములతో నిండియుండుకొలుకులు।
పేర్మితోడబల్కుచుండు పెక్కుమార్లు చిల్కలు॥శర॥
చేరదీసితాడేవలి లక్ష్మీనృసింహ్వారాయుని।
కోరికలుదీరుచు చొల్లేరు హరివాహ్వాయను॥శర॥

అహా! ధరాతలంబునంగల ప్రతిగ్రామపట్టణ జనపదంబుల
న్నాపురంబులు సేయు వారలసేద్యంబులచే పుట్టిపెరిగి దట్టమయినకల
మాది సస్యసంఘమంజరీ పుంజంబుల దమతమ పుత్రమిత్ర కళత్రం
బులతో వాసిమీఱ డాసిచంచువులతో దున్ంచి, మెసవిపసగల మేనుల
తో, నాపాలంబుల గాపాడనెంచి మంచలపైనున్న వన్నెలాడులపై

దవులు దాండవపండులవలెదోప నాపరాని సంతోషంబుల కఱుక్కున
స్మరించినవార లుల్క్కిపడి యదలించిన బెదరి సమీపస్థ భూరుహాగ్రం
బులపై చేరి పలుకుచున్న చిలుకలచే ప్రకాశించునదియు, నిండానిండి
యుండుకాండంబు లంతకంత కంతరాయంబై పోవపోవ కప్పురంపు
టరుగుల మగరాలగోడలమేడలకు గట్టినమెట్టులవలె దట్టముగాకన్ప
ట్టుసైకత ప్రదేశంబులచేదీపించు నదీనదంబులచే నొప్పినదియు గొ
ప్పగొప్పయడవుల బడలికలేక తపంబులొనర్చు జటిశేఖరుల కప్పుర
గంధు లప్పుడప్పుడుతప్పక వినోదసంజాయమానమానసంబుల తమ
తమ కలశంబుల నిలిచియున్న సలిలంబులచేపెంచ పెద్దపెరగి బొద్దు
లుకనుపించురసాల నారికేళాది ధరాజసంతానంబులచే వింతలుగ
న్పించునదియు, తరణికిరణ ప్రసారణంబునకును వాతసంచారంబున
కును చోటివ్వక వాటమయిన లతాపత్ర పుష్పగుచ్ఛంబుల నల్లుకొని
పెల్లివిరిసిన మల్లికాదిక్ష్మాజరాజంబుచే రాజిల్లువనంబులచే రంజిల్లున
దియు, యిందీవరకల్హార పుండరీకప్రభృతి నీరజంబుల నూరుచున్నమ
కరందంబుల పొట్టలనిండారబట్టులపట్టత్రాగి సోలిసొక్కుచు నెక్కు
డచూచినందాననయై ఝుమ్మ్రఝుమ్మ్రన నోంకృయుతుమ్మెదమొత్తము
లచేయమ్మోగులుక్కుచున్నదియునగు శరత్కాలంబును నాశక్తికొలది
వర్ణించితి, నికమీద నేనేమిపనులొనరింపవలయునో తెలియచెప్పవల
యుమహాత్మా !

సూ— బాలా! సుగుణాలవాల! ఇప్పుడునీచేవర్ణింపబడిన శరదృతు
ప్రభావంబీయందరి డెందంబులానందింపజేసి నట్టు వీరినెమ్మోము
లపై మెలయుచున్న చిరునగవులేసూచించుచున్న యవీనాటకప్రద
ర్శనంబున కిప్పటికేకాలాతిక్రమణ దోషంబాపాదించియున్న యొ
దిగాన నీవింకజని యేయేకాలంబున కేయేవేషధారుల నాయత్త
పరుపవలయునో నాయాకాలంబుల కాయావేషదారుల సిద్ధపర
చుము.

(అనిన నటినిష్క్రమించును)

(రంగము-అవంతినగరము విందధరాధవునికొల్వు)

(పరాక్)—ఉదగ్ర స్వభుజబలనిర్లక్ష్మీకృత సకల రాజాధిరాజప్రతాపసమంచిత కలాపస్వకులదీప బహుపరాక్ అక్షీణకటాక్షవీక్షణ ప్రమోదిత నిజదేశస్థనానావిధమనుష్యవితాన సమస్తసుగుణగణనిధాన యాచక సందోహ పరితృప్యమాణదాన బహుపరాక్ రూపవతీ హృదయారవింద మకరందబిందు సందోహ పాన మదవదిందిందిరాయమానసవంచసాయక విలాససుందర మందహాసబహుపరాక్.

రా—(కోరమీసంబు వడివేయుచు)నర్మసచివా! మంత్రిసత్తమా!

మం—చిత్తము రాజోత్తమ

తోడి సంవాదము.

రా—సచివరాష్ట్రమునకుశుభమ। తెల్పుమునాకు। రుచిజనించుగా। వచనములను దెల్పుము॥సచి॥

మం—శుభము దేశమునకున్నృపతి। కవిరాజగతి। యుభయులగుసుజనులలరుచుందు రెపుడు॥శుభ॥

రా—సుజనులెవరయినపురినుందురా। మనమాటవిందురా। ద్విజులదేవపూజజెలగు నెనిజముగ॥సచి॥

మం—స్వకులధర్మములెవరుబాయక। నున్నారువేడుక ప్రకటితగతి సంపదలదగియుండిరి॥శు॥

రా—పరనృపభటభయములేదుగా। యపకీర్తిరాదుగా। తరుణులుభర్తలు సరసలనుందురె॥సచి॥

మం—దేనజూచిననాకుకొరత। దోచదుమదిలో। మానవేశయనుమానము మానుము॥శుభ॥

రా—కవులెవరైనజూడవచ్చిరే। ననుకీర్తించిరే। తవిలికోత్త వింతలుకనుగొంటిరె॥స॥

మం—ధరణిచోళ్లేరు పురినిలచి। లక్ష్మీనరసింహ। వరదుడైనహరి సిరులొసగునువడి॥శు॥

రాజన్యశేఖరా ! స్వరాష్ట్రంబునకు పరరాష్ట్రభయంబించు
కయయిన జేరనీక పూర్వోర్వీనాయకులగు గయాంబరీష ప్రముఖు
లరీతి రక్షించుచున్నవాఁడవు, భవత్ప్రతాపం బెంతని వర్ణింతు, శాం
తగుణాలంకృతచిత్త!

రా—శహబాసు ! మంత్రిసత్తమా ! నీవంటి నర్మసచివుం డుండు
టచేగదా నావంటిధరావరుని పరాక్రమంబు ప్రకాశించుట.

మం—ధరానాథ యికమీద మనమేమికార్యంబు లొనరించవలయు
నో యోచించుడు.

రా—ప్రస్తుతమువసరమయిన వ్యవహారంబు లున్నట్లునీచెప్పెడు స
దుత్తరంబులవలన కనుపించవు, మన నగరంబున కాపురం
బున్న వారాంగనలలో రూపయావన కళాగంభీర్యముచేను
ప్పి భరతగానవిద్యా కౌశలంబుల మెప్పించగల నొక్కదాని
రప్పించి ప్రొద్దుపుచ్చుము.

మం—చిత్తమాలాగే రావించెద

(వారాంగనప్రవేశించి అలికస్థలివిన్యస్తహస్తయుగళయై)

వా—ఉ. దండము రాజచంద్రజనరంజనతాయుతసద్గుణసాంద్రవైరివే
దండమదఘ్నసింహవసుధాజనకామ్యదరంహఘూరికో
దండధరావతంసపరిఖండితసత్కులపాంసప్రోవుమా
పండితమిత్రపండితవిశాలకపత్రసుధాప్రభాషణా. 40

ధరావర పుండరీక ! నాదండంబులు గైకొను సరసుండవని
నీయుండజేరితి మారుండయిన నీదండనుండ సుందరుం డనివేరుండునే
వేదండరిపుసమానశౌర్య !

(అనిపలుకు వెలకలికిపలుకులకలరి కోరమీసంబులు వడవేయు
చుదానిని చక్కగాజూచిప్రకాశముగా)

రా—మ. చిగురుబోలినసీదువాతెరకువాసిన్గందురుండంచున
మృగజాప ట్టెడినీదు మోమునకు శ్లోకమంబైననీవేణికి

న్నిగువౌనీచనుదోయికిన్నడియనాశబేరొక్కన్న నీనాభికి
త్తగవుప్పారెడునుంగళంబులగుకాం॰ తానిక్కమెల్లవ్వాడుఁగా.

వా—రవిప్రతాపభూపా! నేనొక్కరాగం బాలాపించి యొక్కజావిడికి హస్తవిన్యాసంబుజూపెద సెలవిండు (అనిన దరహాసిత వదనారవిందుండై)

రా—కానిమ్ము నీనెమ్మనమ్ము నభయమ్మునబోనిమ్ము.

(తోడిరాగం బాలాపించిజావిడీకభినయించబూనును)

6 అపురూపం—టక ఏకతాళము.

రారాముదముగానాజారా। నాయింటికివేగమే ॥ రారా॥
యేరికోరిన నారిపక్కకు జేరిమదితమిదీర చేయుపరియో ॥ రా॥
మాలిమితో ప్రతిమాలినకృపమాలితివివనమాలిమేలిమిగ॥ రారా॥
కానిమానినిపైన కూరిమివ్వాని తొలిచెలిమానితివి భళీ ॥ రారా॥
చేరిలక్ష్మీనృసింహా రాయనీకోరి బోచిచుచోత్తేరుపురీశ్వరా॥ రారా॥

మహాప్రభో! దేవరవారనుగ్రహించితిరేని యింకొక జావిడికిహస్తవిన్యాసంబుచూపించెద (అనినమునిమునిసి నగవుతో

రా—మంత్రిమతాక్కార్య! స్వతంత్రి! ఈయాటచేడియయాటపాటలలోమేటి వాటమయిన నీటుగలబోటి ఈబోటితోటి సాటిగల నీటులాడులనేనేడకనివిని యుండలేదుగాన ఈనారికోరిన కోరికెలొసంగిపొసంగవీడ్కొల్పుము.

మం—ధరాధవచంద్ర! భవ దాజ్ఞాను సారంబుగా నావెలవెలందిని పంపించియున్నవాడ.

(ఇట్లున్న సమయంబున హటాత్తుగా భీకరాకారంబుతో దుర్యోధనచక్రవర్తి భటుండు ప్రవేశించి రౌద్రముతో

చ. మఱచితిరేన్నృపాలనృప॰మండలికిన్నభిభువై యొకవ్వాడు
న్దలుగనిసంపదల్గలిగి॰తద్దయుగొంగలబట్టిపెత్తల
ల్దటిగెడి రాజరాజునకు॰దాత్తతనిచ్చెడికాన్కలివ్వక
న్వీలుసుతనంబు చేసితివి॰పెద్దయితేభళియింతలోపలఁగా   42

సీ. నిరుపమప్రబలసం♦గరశౌర్యసంపద
వెలుఁగొందుద్రుపదభూ♦విభునకంటె
కలిమిఁజేయురాజ్యంబు♦గలిగియుద్ధంబుల
బలశాలియగుబృహ♦ద్బలునికంటె
బలములక్షౌహిణు♦ల్బలసిగొల్వఁగపెద్ద
దేలినయాశిశు♦పాలుకంటె
హరినైనలెక్కసే♦యకవిదర్భపురంబు
నేలెడురుక్మమ♦హీశుకంటె

గీ. యెక్కువేనీవువారలు♦శక్తిలేక
నిర్భయంబైనపన్నుల♦న్నియును పెద్ద
పెద్దయేనుఁగులపైనుంచి♦ముద్దుమీఱ
పంపిరయొనీకుదయ్యంబు♦బట్టెనేమొ. 43

నీ కట్టతాళ్ళు నీచే పెన్చుకొని యున్నవాడవు. ఆ మన్నె దొరని న్నేమిచేసితే నీవేమిసేయగలవాడవు? నీవర్ధరథుండవు. నీవెంత నీబలంబెంత! చీ! ఛీ! నీమొగంబుచూడకూడ దీయుత్తరంబుచూచికొమ్ము (అనియుత్తరంబిచ్చిన మెల్లమెల్లగా చదువుకొనిదీనాననుండై తలయూచుకొని అందఱునిష్క్రమింతురు).

ప్రథమాంకము సంపూర్ణము.

శ్రీచెన్నకేశవసహాయము.

మిత్రవిందాపరిణయనాటకము.

ద్వితీయాంకము.

(రంగము. విందుడు, అనువిందుడు, నర్మసచివుడు, ఆకాశమునఁబ్రకాశముగా.)



విరి దన్నృపాలనీవు కురుకవీరునితో బహు వేడ్కఁ దోప సంబంధము సేయఁ బూనితది బొల్పదు నే కలనైన దేవకీ నందనుడుండ వేరొకడు నాయకుఁడౌ నెలసత్త్వ మోదకృ ద్బాంధవ బృందకుల్ రదనకదర్పిత కుందకు మిత్రవిందకున్. 1

విం—ఆశ్చర్యమగ్న మానసుండై యేమీచిత్రము! ఈసుదువులు గగనవాణిపలికినది కాబోలు లేనిచో నన్యులెవ్వారిట్లు చెప్పగలరు. (అనియోచించునెడ ననువిందుండు లేచిశంకితహృదయారవిందుండై కొంతసేపూరకుండియన్నఁ గనుంగొని గట్టిగా.)

అ—శా. ఆకాశంబిటు వల్కనేల వినగానాశ్చర్యముల్ దోపగా
నీకా కౌరవరాజ వల్లభునకున్నిర్ణిద్ర సఖ్యంబుమి
న్నేకాలంబున గల్గెదానివినగానేవేడెద న్వేడ్కచే
నాకాకారణ మెల్ల జెల్పగదవే నాయన్న నాయంబుగన్. 2

అగ్రజన్మ! నాకా కారణంబును సమగ్రంబుగా ననుగ్రహింపుము.

విం—(వ్యగ్రమాన మానసుండై తనలో) నేనప్పుడు వారితో చెప్పిన పలుకు లీతనితో చెప్పిన నొప్పుకొనునో యొప్పుకొనడో యొ

ప్పినాయెవ్వరికొనకపోయినా చెప్పకతప్పదు, చెప్పకపోయితే క
ప్పూరగంధికళ్యాణం బెట్టులౌనగూడదు, నీతండు పాండవ పక్ష
పాతి. పాండవులాసుయోధనున కనుకూలురుకారనుసందియం
బందరికిం దెల్లమియేకదా, నిద్రబోయినవారి లేపిన తెఱంగున
నందఱువిన నాకాశవాణి తెలియబలికెనయినగానిమ్ము మీద
జూచుకొనియెదనని తమ్ముఁడా! అనువిందా! చక్కఁగావిను
ము. చెప్పెద.

సీ. రాజరాజగు కురుకరాజున కేటేట
మనమియ్యవలసినకధన మొసంగ
కుండిన నతడల్లికదండికూరుని నొక
నంపినవాఁడు మహోగ్రహమున
వచ్చిదురాత్ములకవ్వారిగానను బల్కి
వారియుత్తరమియ్యకచీరిచూడ
వెంటనే రమ్మనుకవిషమాక్షరములందు
కనుపట్టినను మేనుకకంపమొదవ
గీ. యేమికని చెప్పజాలకయేగియుంటి
భూరిభయభక్తి యొప్పారకవారిగంటి
నేతపల్కిన పల్కులకన్నియునువింటి
నుచిత మనుచితమనక నేకనూరకుంటి, 3

అంతట నారాజ పుంగవుం డభంగుర హాస రసోల్లసిత ము
ఖుండై ఏమోయి విందుడా! మేమడిగిన నుడువుల కిదియగు నిదికా
దను వాక్యం బొక్కటయిన చెప్పక బెల్లముకొట్టిన రాయివలెనున్న
వాడ వాపురందర నందనుండన్నయైయుండ నీవేదండ పురాధినాథుం
డేమిసేయగలవాడని మదంబొదవిన యెదతోనున్నట్లు తోచుచున్న
యది. ఆదండిమగలే కొండలపాలై యుండవారి ప్రాభవంబు నీకే
మిలాభంబుగాన మొల్లగంధియగు నీచెల్లెలిని నాతమ్ముని పిల్లనికిచ్చి

హెచ్చిన మచ్చికతో నా యిచ్చదీర్చి మనుమని వత్తివత్తి పలికిన నా
కెందంబందు కెందిసుందరాంగి నిచ్చెదననివచ్చితి లేకున్నయీకన్నె
తో రాజ్యంబుచేకొనునిందు కెందునుసందియంబు లేదు. (అనినన్దొండం
బు వట్టియీడ్చినమండిపడు వేదండంబురీతి గద్దియపైనుండి దిగ్గనలేచి)

అను—సీ. అమరేంద్రముఖులతో నాహవంబొనరించి
ఖాండవంబేర్చిన ఘనుడెవండు
మాయాకిరాతుడై యమలసినహరుని మె
ప్పించిపాశుపతంబు గాంచెనెవడు
కాలకేయనివాత కవచులనొంటియై
ౖమందించి కోటీర మందెనెవడు
ఘోషయాత్రలోదన్ను గొనిచన్న గంధర్వు
నదలించి విడిపించినదియెవండు

గీ. ఇంతలోపల మఱచెనే యింద్ర తనయు
శౌర్యధైర్యాది గుణములు సారమెల్ల
ధనము హెచ్చినమదమెచ్చునసెడి మాట
తప్పునే యెరికైనసీ ధరణియందు. 4

మ. అదియెట్లుండె నటుండనిమ్ము మనమర్యాదైన యోచింపకు
న్మదవృత్తి న్బిలిపించి పిల్లనడుగ న్న్యాయంబె వీ(ద్రోక్క పె
ద్దదారే దాసీసుతుండు తోడెదలిన న్దానేమి టన్బొందునో
మదరాజన్యులవల్ల నప్పనములన్ మర్యాదతో నెల్లెడన్. 5

అప్పుడు నీకెందుకు నోరులేవకున్నయది యో దోచకున్నయ
ది. ద్రౌపదీ స్వయంవరంబు మొదలయిన స్థలంబులలో దానుపొందిన
పరాభవంబులెల నుదహరించకుంటివా యప్పుడతండు జంపునని కా
బోలు. రాజులకు చచ్చుట చంపుట సమానధర్మంబులని మీరెన్న
డువినియుండరేమో యీవరమకిరాతక సుతునకు మనసరోజాక్షి ని
చ్చుటకంటెచిచ్చులో పెట్టుటమేలుగాదె! యచ్చపలనయనకుం దగినవ

రుండు కృష్ణుండుతప్ప మనుష్యమాత్రుండొకండు కలండే యని నా యభిప్రాయంబు తెలియపర్చుచున్నవాడ (అనిన సంచలిత మనఃపంకజుండై తమ్ముని వంక జూచి.)

క. పిలదవు నీవు కసరున
ప్రల్లదములు పల్కెదవియొ భావ్యములనినా
యుల్లమున నమ్మి ననుబుధు
లెల్లను హర్షింతురయ్య హేయములనకన్. 6

క. చతురంభోధి పరీవృత
క్షితియెల్లను నేలునట్టి శ్రీమంతునితో
ప్రతిహతముగ మాట్లాడిన
కుతుకలు కోయించకున్నె కురుయోధునకున్. 7

ఉ. ఎక్కడి కృష్ణుడాతడొక యేలిక యే మన కెన్నడేనియు
న్నిక్కి పరాక్రమంబులజెలంగుచు బానల బండ నెద్దుల
న్జిక్కులపెట్టి చంపుటలు చిత్రములయ్యెనె నీకు మంచి రా
జెక్కడజిక్కె జెల్లెలినినిచ్చినచూపరు లెన్నకుందురే. 8

ఆహా తమ్ముడా! యనువిదుండా! రాజరాజై మహా ప్రఖ్యాతి బొందిన దుర్యోధనచక్రవర్తితో శత్రుత్వంబును, రాజ్యవిహీనుండై యదురాజులలో బెరిగిన కృష్ణునితో మిత్రత్వంబును కొఱివితో తలగోకికొనినట్లగును గాన నాయిష్టంబునకు కష్టంబు చెప్పకుము.

(అని తమ్ముని మొగంబునందు దృష్టినిడి మేఘగంభీర భాషణంబులతో.)

క. పెద్ద యొనరించు కార్యము
వద్దని చెడగొట్ట పిల్లవానికి తగునే
యెద్దో చేసితి దానిని
ముద్దుగ గనుగొమ్ము యింత కమరాఖణంబేలా? 9

(అనిన తోకత్రొక్కిన నెగిరిపడుపిల్లి తాచువలె బుసకొట్టుచు చేతికరవాలంబు మెఱపించుచు)

అ—అగ్రజావిందభూభుజా.

ఉ. ముద్దులచెల్లెలయ్యు పెడఁమూర్ఖుని పుత్రున కిత్తునంచునీ
బుద్ధికినెట్లు తోఁచెనటు బోయెనుముందటి తెల్వితోఁటి
నీపెద్దతనంబి కెవ్వనికిఁ బెద్దప్రకృష్ణుని కిచ్చువాఁడె బ
ల్పెద్దగుట బ్రమేయతఁడు పిన్నతనంబున నున్నచూడఁగన్. 10

సీ. లక్కయింటను బెట్టి లలిమన పెదతల్లి
కొమరులఁ గాల్చిన కూళమతులు
నిద్రఁబోయెడు భీము నీరధిలోఁ ద్రాళ్ళ
కట్టి ముంపించిన కలుషరతులు
ద్రౌపదీపరిణయోత్సవ వేళ నర్జును
నిందించునట్టి దుర్నీతియుతులు
కష్టంబులెప్పుడు కల్పించి వారల
దూరఁద్రోయించిన ద్రోహగతులు
గీ. ఇట్టివారలతోఁ బొత్తు బెట్టుకున్న
యిట్టినీదిట్టతనము నేఁడుట్టిపడియె
చిట్టచివరకు తల్లితోఁ బుట్టువులకు
పట్టిలేనట్టి పనితలఁ బెట్టితహహ. 11

(అనిన పలుకులు చెవులకు ములుకులై దోప పండ్లు పటపటన్గొఱుకుచున్దమ్ముని దృణీకరించి చేతికత్తి విసరుచు మంత్రి మొగంబు చూచి)

విం—ఉ. వింటివె వీనిమాటలున వీనములై కనుపట్టెనల్లము
క్కంటిని నైన బోరిచెనఁ గందగు విక్రములున్న వారు వా
రింటను నిట్టి ఖారిని హిం హీయని పండ్లిగిలించి పల్కిన
న్గెంటరె రాజ్యమున్నికలోఁ గిన్గొని భూపతులెల్లనవ్వఁగన్.
సీ. తమపాలు సాధింపఁదరము కాకనుకదా
పాండవు లడవిలోపల బ్రదుకుట

అవును కాదని చెప్పఁదలవి కాకనుగదా
ద్రోణాదుల తనికిఁ దోడుపడుట
యెదిరించి పోట్లాడఁ నేపు లేకనుగదా
వసుధేశులందరుఁ దవశ్యులగుట
యల్లుండ్లపై కూర్మిఁ నడగించుకొనికదా
శల్యుఁ డాతనితోడిసంధిగనుట
గీ. పెద్దపెద్దలె భృత్యులై పేర్మిదక్క-
యెప్పుడే మాయటంచుఁ దా నెంచుచుండ
నీతఁడట వారికివ్వఁడు నీతిలేని
వానికెవ్వనికో నివ్వఁబూనెనంట. 13

మ. హరి సద్విక్రము డయ్యెనేని మఱుదుర్వ్యాయంచు ఘోరాటవు
ల్దరిఁ గన్నెలెలి నింట నుంచుకొని యర్ధిన్ప్రేమ బోషించునే
కురురాజన్నడిగిట్టు తమ్ములు సుతుల్గోలెత్తరాజ్యంబుని
ర్భరవృత్తిన్దమవారికివ్వక వృథా సంతంబుతో నుండునే. 14

కావున యగ్గిరిధరుండును యగ్గిరిధర సోదరీవరుండును మహా
పరాక్రమశాలురని యీవిక్రమవిహీనుండు దురకనరచుచున్నవాడు. వా
రిశౌర్యంబులేనెఱుంగనే? ధైర్యసాహసాదిగుణంబులకు రాజరాజునకె
నయయిన వారీరేడుజగంబులలో లేరు, ధర్మరాజునకు నింద్రుడియముం
డును. భీమునకు జనకుండు వాయుదేవుండును నర్జునునకు తాత
పురందరుండును, నకుల సహదేవులకు తండ్రులశ్వనీదేవతలును,
నైయుండియు తనిజెనకలేక మిడుకుచున్నవారు వీరలందరిలో వీడెందు
నబోలువాడో తెలియకున్నయది. వీనిరంకెలు నాకొకశంకయే? నిష్క
ళంక చంద్రముఖియయిన నాసోదరీమణికి, దుశ్శాసన కుమారుండ
గు లక్ష్మణుండే భర్తయగు నింక సందియంబెందును లేదువాడువచ్చిన
ప్పుడెవ్వరేమి సేయంగలవారో చూచెద. (అనిసరోషకషాయతాక్షుఁడై
గళుండై చలితోష్ఠద్వయుండై నర్తిసదివున్ననుంగొని కోరమీసంబులు
వడివేయుచు

అ—నర్మసచివా! వినుచున్నవాడవుకదా.

సీ. ఏచేట నింద్రుని కెలమిచేసెడియాగ
మెవ్వఁడుతనకుచేకొయించుకొనియె
జడివాన నడరునకడిదియగొల్లలఁబోవ
నెవ్వఁడు పర్వతంబెత్తెగోట
గోవత్సములగోపకులబ్రహ్మదాచిన
నెవ్వఁడా రూపంబుకలె త్తితిరిగ
నతి భీకరాటవినడరుకార్చిచ్చును
నెవ్వఁడు మ్రింగిమీరలెనసియుండె

గీ. నిట్టికార్యంబు కురురాజులెవ్వరయిన
చేసియుండిరె నిప్పుడైనఁ జేయగలరె
యహహ మాతులపుత్రుఁడై యలరుకృష్ణ
మూర్తియగుగాత మాచంద్రముఖిభర్త. 15

అమ్మహాత్ముని చరిత్రమ్ములిమ్ముగా బొగడ నలుమొగంబుల పోడకైనం దరంబుగాదననే నెంత! యాగొల్లపిల్లల యుల్లంబులు పల్లవింపసేయుచు మల్లికా శరుని జక్కులదొరపిల్లని మల్లసమాడు సోయగంబుగల యాయదువల్లభునకే నాచెల్లెలినిచ్చి పెంచ్చినకీర్తిగాంచెద, యాసింహశౌర్యుండరుదెంచి నీలవేణి న్పాణిగ్రహణంబొనర్చుతరి వారు, వారివారు యేమిసేయుదురో చూచెద.

(ఇవ్విధంబున నన్నదమ్ములిద్దరు రోషావేశ ముఖంబులతో కూర్చునియుండురు నారదుండు సంగీతముతో హరిస్మరణ సేయుచు ప్రవేశించును.)

7 రాగం హిందూస్థాని శ్రీరూపకం.

నా—రాధికామనోవిహార। రత్నహారరమ్యకేయూర॥ రా॥
పాదానతఖచరజాల। సాధులోలసత్యశీల॥ రా॥
నందగోపబాలనీల। కందనీలకనకచేల।
నందబృందా సంచారధీర భీకరారిగర్వదూర॥ రా॥

పుండరీకసదృశనేత్ర। ఘోరశకటదైత్యజైత్ర।
భండనప్రదీప్తబాణ। ప్రస్ఫురన్మహితతూణ॥ రా॥
ధారుణీచోళ్లేరునగర। ధామపాదవినతసగర।
ధీర తాడేపల్లి లక్ష్మీ! నారసింహరాయ వరద॥ రా॥

విం—అ—సకలవిద్యావిశారద నమస్కరించుచున్నారము
నా—సంగ్రామవిజయమస్తు, సకలకార్యసిద్ధిరస్తు.
రా—మునీంద్రా యీమణిమయాసనంబునందధిష్ఠింపుడు.
నా—కం. చతురంగంబులునద్భుత
గతినుండున రాజ్యపదవి కడుభాగ్యంబే
సుతులును సుతులును నిద్దరి
కతులిత గతినున్నవారె యన్నిటమేలే. 16

విం—దేవా కర్మందిప్రవర! భవదనుగ్రహవిశేషంబున కొఱతలేమి
యులేకనే కాలంబు గడచుచున్నయది, భవదాగమనంబెచ
టనుండియో యిక్కడికో యింకెక్కడికో తెలియుకోరుచున్న
వాఁడ. సెలవివ్వుఁడు, ఈదీనుండెఱింగి సంతోషించెడిని పరమ
భాగవతకులావతంస!

నా—చం. హరికడనుండి వచ్చితి ప్రమోదమొప్పగ నేడు మీసహో
దరిపటు సుందరబు విని దైత్యవిరోధి మదిన్భ్రమించిత
త్తరపడి మారుబారికెద తాళగలేక నలంగిపంపెన
న్నరువడి యాపె నోములుశుభంబుగ బండెగదయ్య యోమనక్
(అనిన విందుండతి చమత్కృతితో దమ్మునిన్జూపి)
విం—ఉ. ఇంతకుముందె నన్ను నతిహీనమువల్కుల ధిక్కరించితా
నంతయు సేయబూని కరమందునకంకణ మూనియున్నవా
డింతటికాతడేయతనికి నారసి చూడుడి యాతడెట్లనో
చింతమటన్న నందరము సేయుదమట్లనె మోదమొప్పగన్. 17
(అనిన దరహాసితవదనారవిందుండై యనువిందుని గ్గనుం
గొని)

సా—రాజకుమారా! అనువిందా?

కం. మెల్లగ హరిబంపిననీ
చెల్లెలికయి వచ్చినాఁడు చెలువొప్పఁగ నా
నల్లని సామికి యిచ్చిన
చెల్లదె ముల్లోకములను చిరతరకీర్తుల్. 18

మీ యన్న మాటలు వింటివి కదా! నీ యభిప్రాయం బేమి (అనిన నతఁ డంజలీబద్ధహస్తద్వయుండై) చెప్పెద నాల్కొనుడు

కం. నెయ్యమున రాజరాజుతో
వియ్యం బందంగఁ గోరి విస్ఫుట గతితో
నొయ్యన జనియని వచ్చెను
కుయ్యాడి నా చెల్లెలికిఁ గోడలటంచున్. 19

ఆవృత్తాంతం బావంత యయిన నాతో చెప్పక నుప్పతిల్లుచున్న నేకారణంబుననో యాకాశవాణియాయన పేరెత్తి నీవా కురురాజుతో కోరి చేసుకున్న చక్కచక్కపదునే, పల్లవాధరయగు నీచెల్లెలియుల్లంబు రంజిల్లఁజేయు నావల్లవ మొల్లగంధుల మనోవల్లభుండగు కృష్ణుండు తప్పతక్కిన రాజవల్లభుం డెవ్వఁడయిన సమర్థుండే యని యూరకుండె పిమ్మట యాసంగతెలుంగఁ గోరిన కౌరవపక్షపాతుండై కమలేక్షణ నాలక్షుణుని కివ్వ నిశ్చయించి యున్న నాచిత్తంబావృత్త చిత్తులయందు హత్తకగుణోత్తరుండయిన హరికి యివ్వబూనియున్న, ధిక్కరించి తానెక్కడుండే యక్కిరాతుల కిచ్చెదనని రాయి గుద్దుచున్నవాడు నేనంతకంటె గంతులువేయుచు రుక్మిణీకాంతునికే జవ్వని నివ్వబూనియుంటి నింతలో చుక్క తెగిపడ్డట్లు మీరిక్కడికరుదెంచితిరిక మీయిష్టానుసారంబుగ స్పష్టపరుచుడు. (అనిన దరహసితవదనారవిందుండై తనకరద్వయంబుచే వారిరువురిచేతులూని యొక్క గద్దియపై కూర్చుండనియమించి తాను వారిసన్నిధి నుచితాసనంబుననుండి మందమధురాలాపంబులతో.)

నా—సీ. ఒకమాట రజమునఁ బొప్పుచుభువనని
ర్మాతయై ధాతయైకమలయు నెవ్వఁ
డొకసారి సత్వంబుఁ బూని లోకావన
ధుర్ణుఁడై విష్ణుఁడై పాలుచు నెవ్వఁ
డొకతేప తమమాత్మఁ బొఱయుజగత్రయో
న్మూలియై శూలియై మురయు నెవ్వఁ
డొకపరి ప్రళయపయోనిధిలోతమ్మి
కంటియై యొంటియై కడగు నెవ్వఁ

గీ. డతనికంటెను జగములేఁ గానెజగము
కంటినాతఁడు వేఱానెఁకంటెవింటె
తొంటిరాజులు హరికృపఁ యుంటిగాదె
పుట్టుచావులు లేనట్టిఁ మెట్టనుంట. 20

అమ్మహాత్ముండు దుష్టజనశిక్షయు శిష్టజన రక్షయు చేయుటకై కదా యనేకావతారంబు లెత్తి యిప్పుడా దేవకీవసుదేవుల యశోదానందుల పూతచరిత్రుల చేయఁ బుట్టి రుక్మిణ్యాదిజగదేకసుందరీమణుల నెండ్లియాడి స్వబలవిశేషంబున సముద్రంబులో పట్టణంబు గట్టుకొని మహాప్రతాపశాలియై వెలుంగుచున్న కృష్ణునివర్ణింప నెవ్వరోపుదురైన నానేర్పుకొలంది కొంత చెప్పెద సావధానచిత్తులై వినుండు.

సీ. మాంసలదుర్మదకంసధరాధీశ
కృత కిరాతకపూర్తిఁ కృష్ణమూర్తి
యతిక్షీణ కరుణాకటాక్షవీక్షణవిని
ర్జితభక్తజనతార్తిఁ కృష్ణమూర్తి
యుద్ధవాక్రూరాదిసద్ధర్మయుతజన
హృదయకమలవర్తిఁ కృష్ణమూర్తి
పూతనస్తనవిషపూరితపానాతీత
పృథుబలయుతకీర్తిఁ కృష్ణమూర్తి

గీ. సకల సంపన్నికేతన! శక్రముఖర
ఋభుపరివృఢైల వరవర్తి! కృష్ణమూర్తి!
అసమ విశిఖప్రయోగమార్గ! తార్తివిజయ
కీరవాహాన నిభమూర్తి! కృష్ణమూర్తీ. 21

ఉ. ఆమహనీయమూర్తికి సమంచితకీర్తికి నిర్జితార్తికి
న్నేమనుశాటికి న్భూషితనిర్జరకోటికి శౌర్యపేటికి
న్నామితదాయికి న్పృథజనస్తుతిపాయికి శేషశాయికి
న్స్త్రీమహిళానుకూలికి వికమర్దితమాలికి భక్తపాలికిన్. 22

ఉ. చక్కనివారి కందరికి చక్కనివాఁడు యదుప్రభుండుమీ
చక్కెరబొమ్మ యున్మిగుల చక్కనిదందరికంటె జూడగా
చక్కనివారినిద్దరిని చక్కగఁగూర్చిన నన్నికార్యము
ల్చక్కనగావె కోర్కెకొన సాఁగ దెయేరికి నైనజూడగన్. 23

విందధరాధవ చంద్రగోవిందుండు మీమామనందనుండేకదా యీ కందర్పసుందరున కమందానందంబున మీచెల్లెలి నిచ్చి యీపెళ్లిదుని ఇచ్చుదీర్పుము. నేను వచ్చినదందుకే యీగోపాలుం డాపరాని మరులెక్కియున్నవాఁడు. పందియంబేల (అనిన నిచ్చుట కిచ్చలేక నివ్వననుటకు వీలులేకకొంతసేపూరకుండి) మునీంద్రా యొక్కమనవి చేసుకొనుచున్నవాడ సమగ్రానుగ్రహంబున మన్నించవలయు.

విం—క. హరిబావమాకునాతని
కరుణా పాత్రులము మేము కాదనగలమే
కురురాజు తోడబల్కిన
సరసంబులు విరసములయి జరగవె కలతల్. 24

ఆతని పాలనంబులోనున్నమేమునాతినివ్వక బొంకి యింకెక్కడనుండగల మాతండుదండిమగలతో దండువెడలి నప్పుడే వుండక కాకుండే యాఖండలపుత్రుం డడ్డపడి జడ్డిగంబులు కాపాడెదరో తోచదు. వాచంయమివర్య! మీబోటి పెద్దవారలవ్వాడు కాన్పింతురేగాన పరులమాటలునమ్మి సిరులు పోగొట్టుకొనువారెవ్వరైన నివ్వసుధా

వలయుంబున నలరే వీరారే చెప్పుడు. ఇందుకొరకై సందియించు చు న్నవాడ.

(అనిన నతని చేతోవృత్తికి చిత్తంబున గర్వించుచు కానీచూ తము. వీనికి దగినయుక్తి చెప్పెదనని)

నా—వింద భూపతివర్యవినుము.

క. మీయిద్దరిడెందంబుల
నీయెడ భేదంబులుండకెట్లగుమీమీ
స్వాయత్తప్రతినలు దప్పక
సేయుడు నేనొక్కయుక్తిచెప్పెదవేడ్కన్. 25

ఒక్కశుభముహూర్తంబు నిర్ణయించి స్వయంవరంబనిసమస్త దేశాధీశులకు నెలిపిన నందఱురెంతురు. నాటిరోజా చంద్రవదన నె వ్వరి వరియించితే వారే భర్తయగును. అన్నిట నృలవంతుడైన వా రినే కోరుకొనుగాని యాలుపోలులేనిబేలనేల యాంబాల మెచ్చునీప్ర కారంబా స్వయంవరంబు నెరవేరిన నెవ్వరికేమి కోపంబులు రావు గాన నామాటకు సమ్మతింపుడు. (అనిన వారిద్దరు సంతోషించుచు నేకకంఠులై చేతులుజోడించి.)

క. బాగాయెమీవచస్థితి
రాగాది గుణప్రభంగకరమ్యద్గతిమీా
యాగమను మాకుసౌఖ్యో
ద్యోగంబై దోచెదివ్యయోగానందా. 26

నా—రాజకుమారులారా మీసోదరీ రత్నంబగు మిత్రవిందతో మా ట్లాడిపోయివచ్చెద దయయుంచుడు.

(అందరునిష్క్రమింతురు)

(రంగము విచిత్రసౌధము దోమతెర మంచముమీద నిద్రపో వుచునుండవలయును నిద్రలో)

మి—చ. ననువిడనాడి పోవతగునే నాదిగునావగ నాదుమక్కువ కా
కనికరముంచవింత పెటుకాకటుకావిట కాడతుట్లునే
మనగలదాననయ్య హటకేమావిట మామటు మాయకాడక్ర
న్ననునిను బాసి నిల్వగలనే నా తలనాకలనైన జాడగా. 27

(అనువాక్యంబులు చెలికత్తెలువిని యులిక్కిపడి హాశ్చర్యమ
గ్నమానసలై చేరంజని పిలిచినపలుకకున్నగట్టిగ).
తల్లీ తరుణీమతల్లి ఏమియో పలుకుచున్నదానవు లెమ్ము.
(అనునంతలో)

మి—క. ఏరాపోయెదవిడతగ
వేరాబిగి కౌగిలివ్వ వేరాచాల్చా
లారా నమ్మినదానిని
రారాపులు సేయుమేరక రాయుతహారా. 28

ఛీఛీ చేడియలారా పోవుచున్నజూచెదరా నామేలుమీకు మే
లుగానట్టు తోచుచున్నయదేమీకును పొందు (అనుమాటలకాబోటు
లు నీటులు చెడికొంత సేపు యోచించి యందులో కీరవాణి యిదికల
కాబోలునని సమీపించి పన్నీరుచే కన్నులుతుడిచిన దిగ్గునలేచి దిక్కు
లుచూచి సిగ్గుపడి తలవంచుకొని యున్న రాజపుత్రినుంచి తక్కినవా
రినందరి నవతలికిదోచి)

8 భైరవి ఏకతాళం,

ఇదియేమిచిత్రము॥ ఇది॥ మదవతియే మోమూట్లాడెదు॥ ఇది॥
పరిణయమెవరియని వదుచుపయయెం పరపురుషునిబిలిచిన వరు
సబలికె॥ ఇది॥

ఇటునటు చెదరని దిటమగు మదిగల కుటిలదిమరలిప్పటి వ
నితగ॥ ఇది॥

సాటిబోటులీమాటవిన్న నగుబాటు సేతురెచ్చోటనైన॥ విన
లలితాడేపల్లి లక్ష్మినృసింహాజ్వాల నుతచోళ్లేట్వతి హారిగల॥

చ. మొగమొకరీతితోఁ జెమరుఁ మోవివిలాసము తగ్గిచన్నుల
న్దగిలినపుష్పమాలికలుఁ దారకములూడక రాలె పక్కపై
సాగసుగ చెక్కుటద్దములుఁ జూపడె వింతలుగొన్ని తెల్పవ
ల్కఁగనగునమ్మ నేనువినఁగాతగుదాననుగాన నెచ్చెలీ. 29

నన్ను బెదరించదలంచి యిన్ని చిత్రంబులీవె కల్పించుకొని నట్లు తోచుచున్నయది లేనిచో శుద్ధాంత సౌధాగ్రంబుపైనున్న నీకెట్లుపా సగుగాన నున్నదున్నట్లు చెప్పవే యొప్పులకుప్పా.

(అనిన తనమనంబున నుబ్బిట్లాడినసిగ్గుగగ్గోలుసేయ తనలో తాను) అహా! కలలోఁగలిగిన రతిసౌఖ్యంబు లేమని సెప్పుదు. చెప్పిన నీకప్పురగంధి తప్పుగా నెంచి వెలిపించునేమొ ఛీ! ఛీ! ఇట్టిరహస్యంబు లెంతప్రాణస్నేహితులకైన తెలుపతగదు. (అని కొంతసేపూరకుండి) యెంత వెఱ్ఱిదాననైతిని. నాపంచప్రాణంబులలో నొక్క ప్రాణంబుగానుండి నాకుమేలుసేయఁగోరి యొక్కనిముషంబైన బాయని యీనెచ్చెలి కంటెమచ్చికగల వారెవ్వరు. చెప్పెద. చెప్పి యీయొప్పులాడినిలోఁబఱచుకొని మదీయమానధనంబు హరించిన నాచోరుని నేతీరునైన రావించుకొని మోహంబపనయించుకొనుచుండెద నొక్కరైనన్నట్టు దెల్యని డిట్టులు లేనట్టయితే కార్యంబుచెడి చిట్టచివరకు రట్టుపడి గట్టుకొనవలసివచ్చు (అని యోచించి) సఖీకీరవాణీరమ్ము.

చ. ఒకకలగంటినమ్మ వికచోత్పలలోచని యొక్కసుందరుం
డకలుషరీతివచ్చి బిగియారగ కౌగిలిఁగ్రుచ్చి మోవిపా
నకమును ద్రావి యుద్దములనందగుచెక్కులుముద్దువెట్టి సా
రెకు జనుదోయిముట్టుచుమరి న్మరుకేళినలర్చిపోయెనే. 30

ఉ. నవ్వుమొగంబు వాడుమది నమ్మకముల్పరించువాడు మే
ల్జవ్వనమొప్పు వాడుకను సన్నలకూరిమినించువాడుబ్ర
లవ్వలసొమ్ము వాడుకను లందెలితమ్ముల నేలువాడునూ
పువ్వను ధిక్కరించును ముక్కుఁగల్గిన వాడు సుందరీ. 31

ఉ. నల్లనివాఁడు చారు•వదనంబున సన్ననిబొట్టువాఁడు వి
ద్యుల్లతబోలు చేలమెద•మెప్పినవాఁడు కృపారసంబుపై
జల్లెడువాఁడు వక్షమున•జానగుమాలికెవాఁడు చల్లనా
మెల్లనిమాటల న్మనము•మెచ్చఁగఁజేసెడు వాఁడుసుందరీ. 32

ఉ. మారుఁడుకాఁడు శక్రుని•కుమారుఁడుగాఁడు తలంపఁగోహిణీ
జారుఁడుకాఁడు కిన్నరవి•చారుఁడుగాఁడు కుమారి వారల
న్వారక మెచ్చ నట్టిపయి•వారలనైన నిరాకరించుహా
వారిజనాభు వంటిమగ•వారలుగల్గుదురమ్మ భూస్థలిన్. 33

క. మదనుని కదనమ్మునక
మ్మదనం బొగిజూపిచని యొకమగువా వినుసీ
యెదనొచ్చుకు వచ్చెదనని
యెదయమది న్మఱచెనోరకహిన్వచ్చు నుకో. 34

(అని ఆత్మగతంబున నేనెంత వెఱ్ఱిదాననైతినక్కటా! పట్టి చూచినమగవాఁడును, పెట్టితీసినసొమ్మును మునుపటట్టు ప్రకాశించవనుమాటలు, బూటకంబులౌనా యెక్కడికల, యెక్కడిగోడయియా ఫుట్టువున నికనట్టివానిని చేపట్టుదునా! యన్నలంతవానికి నన్నిత్తురా! అని చెలికత్తియన్జూచి కీరవాణీ! నేనా సుందరుని గట్టిగా పట్టుకొని యుండవలసియుంటి. అందుకి న్వెరచి మానుకుంటి, అక్కా నీ వెక్కరణినైనన్వాని సుందరకులశీల వయోలావణ్యంబులెల్ల, నాయన్నలకుజెప్పి నన్ను వానికేయిప్పించి నాచే మెప్పొందవుకదా, నీకష్టంబునకు ప్రతిఫలంబొసగనా, యేది యోచించుము. (అనిన కీరవాణి తనలోఁ తాను నవ్వుకొనుచు, ఇది గోవిందునిమాయగాని మరొక్కటికాదని యారాజకుమారి న్బుజ్జగించుచు)


కీర—కుంతల కాంత్యపహసిత షట్పదబృందా మిత్రవిందా.

చం. మదినిక జాలిజెందకుము కుమారికలన్గనుపించువాడునీ
సదనమునందునుండునె విచార మొకింతయులేక బల్కెదో
మదవతి తత్ప్రయత్నమిక మానక చేసి భవత్కటాక్ష సం
పదజరియింతునీకిక శుభంబగు సందియమేల కామినీ. 35

తల్లీయూరడిల్లుము. ఇకయీపనిదప్పు యొందువనినాకేల

(అని అందరునిష్క్రమింతురు.)

ద్వితీయాంకము సంపూర్ణము.



శ్రీ చెన్నకేశవసహాయము.

[illegible]త్రవిందాపరిణయనాటకము.

తృతీయాంకము

[illegible] సఖీపరివృతయగు రాజకన్యక కడకు [illegible]కముందు ప్రవేశించుచు)

[illegible]—ఏకతాళం.

[illegible]కదా।

[illegible]లోలధారాధరనీల॥ నా॥

[illegible]కవివ్యాగ।

[illegible]రేమజగముల॥ నా॥

[illegible]చె।

[illegible]సంపవల్లి॥ నా॥

[illegible]రలమఙ్జని।

[illegible]బ్జ॥ నా॥

[illegible]లక్ష్మీనృసింహ్వారాయేద్య
[illegible]పురిజానకీశ్వర॥ నా॥

[illegible]తెవచ్చి) ఏలికసానీ! యదుగోగితంబుపా [illegible] నారదుండరుదెంచుచున్నవాడు. (అనిన [illegible] సఖులతో నెదురేగితోడ్కొనివచ్చి కన [illegible] పెట్టి, మునీంద్రా! వందనశతంబొనర్చు [illegible]పాదాంబుజయుగళిని కాచినిలుచున్న యోకుంద [illegible])

నార — శీఘ్రమేవ కల్యాణప్రాప్తిరస్తు మనోవాంఛాఫల సిద్ధిరస్తు.

శా. రాకాచంద్రునిబోలు మోముతెలుపై రంజిల్లు కందమ్ములన్
క్రీకారంబులనేలు కర్ణయుగము న్నెల్వొందు కన్బొమ్మలున్
నోక్కకాల్మిదికిజారు కేలుగవయు న్బాల్పారు కృష్ణుండికన్
నీకాంతుండగు నిక్కమీపలుకు నిర్ణిద్రస్థితి న్గామినీ. 1

శా. నీతారుణ్యము నీయొయ్యారము ననీనీటు న్వినంబొల్పునీ
సేతల్మిను మోవి నీసడుము నీచిత్తంబును న్నీనడల్
శీతాంశుప్రభమియించు నీమొగము వాసిన్నెమ్మదిన్మెచ్చగా
నాతో జెప్పెను నిన్ననందుకెకదా నారాకడ ల్మానినీ. 2

రాజపుత్రీ! నీపూర్వపుణ్యఫలం బేమనిచెప్ప శంకరపంకజాసన ప్రభృతి సమస్తదేవతా కోటీరకోటి సంఘటిత మహామణిప్రభా ప్రభాసిత పాదపంకజుండగు వాసుదేవుం డపరిమితానంద కందళిత హృదయ పంకజుండై నీచక్కదనంబునకు మెచ్చి పరిగ్రహించదలంచి నాతో చెప్పిన నేనలుదెంచి నీయన్నలతో సంభాషించి దుశ్శాసన పుత్రున కివ్వవలయునని నీపెద్దన్నయు, కృష్ణునకే యివ్వవలయునని నీచిన్నన్నయు కొట్లాడ వారిపోట్లాటమాన్పి యేకకంఠులజేసి స్వయంవరంబున నీయిష్టమైనవారి వరియించునట్లు కట్టుదిట్టంబు లేర్పర్చి నిన్నుజూచి పోగలందులకై వచ్చితిని. నిన్ను మెచ్చితిని. మచ్చెకంటి! (అనిన పులకాంకురిత సర్వశరీరిణియై పునఃపునః ప్రణామంబులొనర్చి తేనెలొలుకు పలుకులతో)

మి-చ. మింటికిదాకుపెన్తపముమేయగతిన్నడచేసివేడిన
న్గంటికిగానుపించనియఖండలమూర్తివినీకునీవెనా
యింటికివచ్చికృష్ణుడుమదీశ్వరుడౌననిపల్కవింటినా
తొంటిభవంబునన్గలుగుకోరవునోములవంటమొట్టిదో. 3

(అనియాత్మగతంబున) ఏమీ నాపూర్వపుణ్యంబు. ఈ మహానుభావుం డలుదెంచి జగన్మోహనుండై వెలుంగు వాసుదేవుండు నన్ను వరించునని చెప్పె. ఈవాక్యంబు లెంతనమ్మకంబులో చెప్ప

జాల (నని కొంతవడి యూరకుండి) నాకంతకంతకు తెలివికలుగు చున్నదే! కేవల (బ్రహ్మ)మానస పు(త్రుం)డగు యీతపసినుదువు నుదువు లొక్కటియైనం దప్పిపోవునా, పోవు. దీని నిజానిజంబులు మదీయస్వప్నంబే స్పష్టపరుచుచున్నది. (అని హాస్యరస సదృశంబు లగువాక్యంబులతో)

చం. ఇవినిజమైన వల్కులె మునీశ్వర! రుక్మిణి సత్యభామజాం
బవతిదినేశ పు(త్రి)వరభ(ద్ర)సులక్షణ నాగవిస్ఫుర
త్కువలయ నే(త్ర)లుండననుగోరు నెకోరిన వాక్కుకోపము
ల్దవులకనుందురే మదిమునీదంబొడప స్మరుణించిమ్రొక్కెదన్. 4

(అని, మొగంబున చిరునవ్వొలయ)

శుద్ధకాంభోజి — ఆదితాళము.

నా — ఏలబాల బేలవై తెలివి-నామాటలునమ్మక।
ఆలోక సుందరుని కాంత-లేలోలలోచనులు(తిప్ప)।
జాలరు వెన్నోలనుగోవ-బాలుడు నీపాలవ్రునిజముగ నేల॥

మి — నెమ్మనమ్ము నమ్మదిప్పటికి-మీరెన్ని చెప్పిన॥ నె॥
తమ్మిగద్దియ కొమ్మయె-రుక్మిణమ్మనుచు వింటినిహారియా।
యమ్మకువశుడు కాకనారూ-పమ్మునకుభ్రిమజెందునె చూడగ॥

నా — (క్రొ)త్త(క్రొ)త్తబిత్తరివినీవు-కనులార జూచినక్రొత్త।
యత్తెరవల కంటెయందక-త్తెవంతియు కాకనుమే।
నత్తకూతురవునీపై-హత్తునుహరికిచిత్తమెప్పుడు॥ యేల॥

మి — నిన్నమొన్నయున్న వారుకచా-యాంతేమ లందరు॥ ని॥
పన్నగమెక్కెను కొత్త-యున్నవనుపోయి వారల।
మన్ననలు తెల్యకసిగ్గున-నున్న నేరము లెన్నక నుందురే॥ నె॥

నా — వారిజేరి కేరుచుండెదవు-సిగ్గెన్ని నార్యు॥ వారి॥
కోరినకోరి కెలు-శౌరిచేరి దీర్చుచుండగ గడి।
శేరినారిమే మెపుడైన-గోరివచ్చినమాట్లాడవకో॥ యేల॥

మి—యేరికోరిభూరితేజమున-చోళ్లేరుపురమున॥ నేరి॥
శేరితాడేపల్లిలక్ష్మీ-నారసింహరాయునకు,
కోరినకోరికలిచ్చు-సారసలోచనునిమామ॥ నెమ్మి॥

కం. ఇమ్ముగ మొక మంత్రరాజము
సమ్మతితో శౌరినాకొసఁగ్వాధీనుండై
యెమ్మెలుగులకాఁగ ప్రతిదిన
సమ్మోగినాయింటనుండెసద్గుణకాండా. 5

నార— (అని నవ్వుకొనుచు తనలోతాను) ఈచిన్నదా వన్నెకా నిమొగమున్నచోటైన నెఱుంగదే! యిప్పుడేయింత మరులెక్కియున్న దన్నికార్యంబు లారితేరినచో నక్కమలాక్షుని బలంబొక్కసారి గుటుకున మ్రింగునేమో యబ్బబ్బా! యీబిబ్బోకవతి దెబ్బ (అని తల యూచుచు)

మ. తరుణీదక్షిణనాయకుం డతడుకాంతలొక్కటి మందైనబం
ధురపంచాస్త్రకళా రహస్యములలోకోత్తరంబుగానందరి
న్గరమొప్పారగనేలుచు న్సమతరంగత్కేళిదేలున్సుమీ
కరిభాస్వద్గతినీదుకోర్కెపిదవన్గావింతుసైరించుమా. 6

బాలికామణీ! నీవింకసంతోషమునసుండుము. నీకోరికె లీడేరు కాలంబాసన్నం బగుచున్న యది నేను పోయివచ్చెద దయయుంచు ము.

(అని అందరు నిష్క్రమింతురు)

(రంగము. దర్పణసౌధంబు-కీరవాణి ప్రభృతి చెలికత్తెలు గొల్వ మిత్రవింద కూర్చునియుండును)

మి— కీరవాణి! నాదగ్గర జేరికూర్చుండవెందుకు?

కీ—వలికసానీ నాకంతకంటె నేమిపని యున్నది. వచ్చియుంటిని.

మి— (కీరవాణిజూచి)

ఉ. ఎప్పుడునాస్వయంవరముకొయేర్పడుభూపతులందరుండనే
నెప్పుడునామనోహరునికయింపొగిచూచెదకన్నులారగా

నెప్పుడుశౌరికంఠమునకే హేమమయంబగుదండ వేతునా
కెప్పుడుచక్రిభర్తయనికే యెల్లరుబల్కుఁడు రింపుమీఱగన్॥

(అనినకీరవాణిదిగ్గునలేచి.)

కీ.—తల్లిభవదుల్లంబురంజిల్ల మునితల్లజుండంతయు కరతలామలకంబుగా చెప్పిచనియెకదా. ఇంతలో తొందరెందుకు. ఎల్లయోచింతము. (అనునెడ చతురంగబలయుక్తుండై కందర్పుండుదవ్వుదవ్వులదోచిన బెదరి చెలికత్తెలన్గాంచి బిగ్గరగా)

మి.—ఉ. మారుడుసారసాలయవకేమారుడుశంబరదైత్యనాథసం
హారుడుమోహకాననవికేహారుడుపుష్పశరప్రసారణా
చారుడుదుష్ప్రియుత్నపరికేచారుడుయావతమానసాంతకా
కారుడుఘోరవద్గుణవికేకారుడువచ్చెనుచూడవేచెలీ. 8

చ. చిలుకగుఱంబునెక్కికటిచెక్కినకేతకిబాకుతళ్ళుళ
ల్వోలయపరాకు వెల్చుచునువెంటపికంబులుగొల్వఘోరువం
కలుభటులై చెలంగసుమకార్ముకమెక్కిడిపూవుటంపర
గ్గలికిచప్రదేశ మొగిగాడగనే సెనికేమిసేతునే. 9

(అనికొంతసేపూరకుండి.)

ఇంతీయీకంతునికొంతసేపుకొనియాడిచూచెద. (అని)

సీ. కమలబొఱుండవై కమలపాణులనేచ
నాయమాయిదినీకుకాయజన్మ
శుకతురంగుండవై శుకవాహులగలంచ
మోదమాయిదినీకుమాధవసుత
రతినాయకుండవై రతికాముకులనొంచ
బింకమాయిదినీకుపీనవక్ష
సుమకార్ముకుండవై సుమకోమలులముంచ
తేజమాయిదినీకుభూజననుత

గీ. శబ్దసంబంధబాంధవ్యసరణిచూడ
భేదమింతైననగనుపించలేదుమనకు

యెందుకో చలమిటు చూపు • తెలుఁగ రాదు
భూరితరవిక్రమధురీణ • పుష్పబాణ. 10

(అనియనేకవిధంబుల బ్రార్థించిన నంతకంతకు వెతఁబించుచు పంచవిధశరంబు లొడలనించుచున్న కీరవాణిం జేరంజని దైన్యరసంబుతో)

హిందుస్థాని—ఝంప్రతాళము.

ఇకెంత సేపు నేభరింతునే సఖీమణీ।
యకారణంబుగా నలంచె నయో సఖీమణీ॥ యి కెం॥
సుమాస్త్రవాళి మేనునిండె చూడవే చెలి।
యమానుషంబు సేయఁబూనె నక్కటయో చెలి॥ యి కెం॥
సుమంతయైన ధైర్య మెదను సోక దే చెలి।
సుమంబువంటి మేను కాక నుక్కెనే చెలి॥ యి కెం॥
ధరనొప్పు శ్రీచొల్లేరునగరధాముఁడైన కృప।
వరలక్ష్మీనారసింహరాయ వరదుఁడేల సే॥ యి కెం॥

(ఇట్లు బల్కి తనలో) వెఱ్ఱికి వేయివిధంబులని పెద్దలనెడిమాటలబద్ధమా యీకోంచెవువానిని మంచిమాటలతో వేఁడిన మేలు సేయునా సేయఁడుగాన వీనిమానంబు మాలి నేలపాలగునట్లు గట్టితిట్టులు తిట్టి యేమట్టు వెట్టెద కానిమ్ము. (అని రోషావేశముఖారవిందయై)

మ-శా. నీకోదండము వాడ నీదుశరము • ల్నీరంబులోఁగూడనీ
బాకాచెట్లను జిక్కనారి వెతలై • పద్మంబులందక్కనీ
మూకలొక్కండలనుండ నీరదము పా • ములొన్నటిలో నిండనీ
టోకాశంభుఁడు చూడ నేను మదిలో • నుంతైననివ్వెద రా.

ఉ. నీకును నీదుమామకు బలెకొనీతియొకింతయునైన లేకపె
న్వాకలపెట్టుచుండెద వశోకారణ వైరము చే వియోగుల
స్త్రీకొనలేవు యోగులకశిక్షించి మగంటిమిగల్గువాడవే
ఛీ! కమలాస్త్ర శంకరునికి చేడెననన్మది సిగ్గులేదుగా. 12

(అని సరోరుహాస్త్రుని తిరస్కరించి తదీయ చతురంగంబుల జూచి కోపముతో)

సీ. కీరమా నీకింత ◆ బీరమా రాపొంత
నరువసాంకవగంధి ◆ నోటవినవు
వాతమా సంజాత ◆ శీతమా ఇదిరోత
యనవు శేషఫణివేణి ◆ ననుచు కనవు
పైకమా నీవింక ◆ ధాకమా సవుజింక
మిడనీలవాలనా ◆ మెఱుగవేమొ
భసలమా నీవిట్లు ◆ మెసలమార్గమదెట్లు
హేమనాసనటంచు ◆ నెంచిమనవు.

గీ. యెదిరిబలముల నెఱుగక ◆ నెవ్వరేని
కదసిపోట్లాడ పరిభవం ◆ బొదవకున్నె
యందుకే కద మీదార ◆ హరునిదాకి
భస్మమైపూలదేమున్న ◆ పంతమేది. 1౬

(అని శుకపికముల యసమీర ఝంభరంబుల నదలించి చెలికత్తెలఁజూచి) సఖీమణులారా! యెన్నిపట్టినా అన్నియు న్మరచి కుసుమాస్త్రుం డసమాన విక్రమంబున పువ్వుటంపరచే నొడలెల్ల, చుఱుకు, చుఱుక్కుమనుపించె. కలకలమని చిలుక లులికిపడ బలికె నాతతభీతినసువ్రాతంబులు చీకాకుపడ కోకిలమూకలు కోకోయనికూసె. ఇమ్ముగా తలదిమ్ము గ్రమ్ము తమ్మి తేనియ లిమ్ముగాఁగ్రోలి తుమ్మెదముత్తెమ్ములు ఝుమ్మఝుమ్మన గానమ్ములు చేసె. మేనువడంకె. నేనింక పైపజాల (నని నెమ్మేనుమఱచి మూర్ఛిల్లిన చెలికత్తెలు వెల్లనైనమోములతో) తల్లి! మాయుల్లంబులెల్ల ఝల్లుఝల్లన మమ్మిక్కడడించి నీవెక్కడై వెక్కడికిపోవుచున్నదాన ఏకజవ్వని మాకెవ్వరుదిక్కు (అనునెడ కీరవాణి ధాతుస్థానంబుల పరిశీలంబుచూచి)

కీ—మదనమాలా.

మ—ఏమమ్మ కీరవాణీ.

కీ—ఇదిగో దీని చేయిచూడుము.

మ—చూచితిని.

కీ—క. ఇదిమూర్ఛగాని వేరొక
 విధమేమియు లేదుచూడ♦విధుబింబముఖీ,

మ—క. అదియే నేననుకొంటిని
 సుదతీ యేమిడినకనుల♦చూచునె మనలన్. 14

కీ— సుందరీ తొందరించిన కార్యంబవునా నేనందుకేకదా యోచించుటలు.

మ—అక్కా నీవన్నియు దెలిసినదానవు, నీవే చక్కనపోయెదవ్రా నాకు నా చక్కియేముఖ్యము.

సీ. పడతిరో చల్లనీ♦పన్నీరు చిల్కనా?

కీ—యదికను దమ్ముల♦కంటవలదు.

మ—కమలాక్షిరో చంద్ర♦ఖండంబు రాతునా?

కీ— స్తనచక్రములకడ♦దలచవలదు.

మ—కలికిరో చిగురుటా♦కులగుత్తులిడుదునా?

కీ—తనుధర్మమునకది♦తగులవలదు.

మ—పలదిరో నేమంచి♦వీవనవేతునా?

కీ—ప్రాణపుష్పముకడ♦పట్టవలదు.

మ—గీ. చారుతరశైత్యచందన♦సారికోరి
 తెచ్చితిని చల్లవచ్చున♦మచ్చకంటి

కీ—మదనతాపంబుచే గ్రాగి♦హృదయకలశ
 పూరితస్నేహరసమది♦పారలవలదు. 15

(అనెడు పలుకులకు మదనమాల మదికుదరక)

మ—కం. ఏపని సేయగబోయిన
 నాపని వలదందువెప్పు♦డదియేమిటికో.

కీ—కం. ఓపడతికోపమటవే
 యాపనులాస్థానములను♦నవాణములటవే. 16

మ—అక్కా—కీరవాణీ! ఈచక్కెరబొమ్మ వాల్చినపక్క కదల్పకున్నది. కాలాతీతంబైన నేమి పోని సంక్రమించునో గాన తొందరగా శైత్యోపచారంబు లొనర్పుటయేమంచిది. (అనికీరవాణిఁజూచి)

సీ. ఇంతియీచిగురాకు•లేమి సేయుదమమ్మ?
కీ—ఠీవిపాదములకం•టించవమ్మ.
మ—అరటులపొరలున్న•వవియేమిపనికమ్మ?
కీ—పొలతియూరువులకు•పొఁదువవమ్మ.
మ—తోరమాయులరుగు•త్తులవెందుకోకొమ్మ?
కీ—చెలిగుబ్బచనులపై•చేర్చవమ్మ.
మ—కలువరేకులుచాల•చెలులుదెచ్చిరిసుమ్మ?
కీ—కలికికన్నులమీఁద•కప్పవమ్మ.
మ—గీ. మొలకపాల మిదెందుకోకొ తెలియదమ్మ?
కీ—ముగుదకుంతలములనుండికొ ముడువవమ్మ.
మ—చెలఁగికొందమ్ములేపనికొ సేయునమ్మ?
కీ—గోతిచేదోయికిని గీలుకొల్పవమ్మ. 17

మదనమాలా! చూచితివా యీవస్తువు లీస్థలంబులకనుకూలంబులై శైత్యోపచారంబులచే నొక్కయరక్షణంబునకు తెలివి నొంది ప్రకాశింపఁగలదు. చూచుచుండుఁడీ. (అనునంతలో మసుంగిడిన పట్టుశాలువసడల్చి దిగ్గునలేచి, కీరవాణీ మదనమాలలంజూచి)

మి—తోఁబుట్టువులారా! మీ మోముదమ్ము లెందుకో చిన్నవోయియున్నవి చెప్పుఁడు. (అనినవారలు చెక్కిళ్ళు దువ్వుకొని చెక్కులు ముద్దుపెట్టుకొని గంభీరభాషణంబులతో)

తే—గీ. ఏమిచెప్పుదుమమ్మ నీ•విపుడుమూర్ఛ
జెందినందున భయమంది•చేయువిధము
లెల్ల చేసిన తెలివొంది•తిపుడుమధుర
మృదులవాగ్బృందధృతకుంద•మిత్రవింద. 18

(అనిన వచ్చియురాని నవ్వునవ్వి పునర్మోహావేశం బగుటయు చెలికత్తెలఁ గనుంగొని)

తోడిరాగము—ఆదితాళము.

మి—రాఁడేమాయలకాఁడే-యీఁడుజోడని నమ్మియుంటిని
నన్ను వీడనివాఁడనుకొంటిని । యేఁడే వాఁడయొ రాచపాడి మాని యెందు॥ రాఁడే॥
ఘనుఁడాతఁడవి వలకోటగా। యల్ల। మునిమాటలవినీళ్ళమూటగా।
మది। నసుకున్నముచ్చటలవి దూరమైపోయె॥ రాఁడే॥
మారుడెక్కువశ్రతువుడాయెను । కంటికిఁరీతికిరాక్కలేదాయెను
కీరవాణియింకయేరీతిభరియింతు రా॥
వరకీర్తిజితహీరకాశుఁడై చోళ్లే । ద్పురిదివ్యసౌధనివేశుఁడై
ధరతాఁడేపలిలక్ష్మినరసింహరాయేడ్వ్యడు రా॥
(ఇవ్విధంబున నలంగుచున్న యామంగళాంగింగని తేనెలాలు కుపలుకులతో.)

చె—కం. కొమ్మా నామనవినిగై
కొమ్మానీవింత మరులుకొనతగదమ్మా
రమ్మావనరాజివినిక
రమ్మారయసుగుణసదనరాజితవదనా. 19

చం. అచటికిపోయిచూడదగికనట్టివినన్నియుజూవనచ్చట
న్విచికలపుష్పసంపదలకేవేడుకలెల్లనుగన్న నెమ్మది
న్పొచిగనుపించుపిమ్మటసరోరుహాలోచనయిల్లుజేరిన
బ్రచురతనన్నికార్యములభంగురరీతిజెలంగుతవ్వుకన్॥ 20

(అనిన సంతోష మొందక డోలాయమానమానసయై)

మి- క. మాటలాకతోట్టిచెప్పిన
హాటకచేలుండువచ్చిశపాలానుదలిర్ప
న్గూటముల దేల్చకుండిన
బోటిరొసంతోష మెట్లుకవుట్టును చెమామా. 21

అయ్యో నమీఇష్టానుసారంబువచ్చెడినదియు తీరును. నారదునిమాటలకన్న నీతోటయెక్కువయే! మీకుకోపంబురానేల లెండు. (అని అందరు పరిక్రమింతురు.)

(రంగము. శృంగారవనంబు.)

మిత్రవింద (చెలికత్తెలతోఁ బ్రవేశించి యచ్చటివింతలు కన్నులకొలఁ దిజూచుచు చెలులంగనుంగొని)

ఫీ॥ రాగము-ఏకతాళము.

వనమెంతో శృంగారమే ఓలలా!
వినమిట్టిదని గట్టిగను నెవ్వారసన్నైరిమున్ను॥ వన।
ఆలమల్లెపువ్వుగలతావు-లిలమించెగలిగించె!
వలనొప్పబలుకూరిమెదవు॥ వన॥
చామంతివిసులేమొప్పాలుపొంది-నామీదనామోద।
మీమాడ్కి-ప్రేమంబుజూపె॥ వన॥
ధరచొల్లేరుపురమునసుండి-వరతాదేవలి లక్ష్మి।
నరసింహరాయెద్యోడేలు॥ వన॥

సీ. తనముక్కురంగుస♦మ్యానబూనెననికదా
చిలుకదాడిమపండ్లు♦చించుచెల్ల
తననల్పునీడయం♦దునిచెనేడనికదా
యామ్రంబుననుపికం♦బఱచుచెల్ల
తమకుంభములదాక♦తలచినవనికదా
వెలగపండ్లకుకరు♦ల్వేచుచెల్ల
తనకైత్యమొగిగర్భ♦మునదాల్చెననికదా
వలిగాడువరటుల♦గలచుచెల్ల.

గీ. తమతనుప్రభలాగితరం♦గములనుంచె
ననిగదావానిహరియించ♦హంసలెల్ల
నీకొలంకులలోనుండు♦చెల్లచూడ
చిత్రమయ్యెనుపూఁదోట♦చెల్వమెల్ల.

(అని కీరవాణికై దండకొని)

ఆహా మంగళాంగి మనకుటంగట చెలంగు సరోవరస్థిత మంజులతర కంజాతపుంజ సంజాత, మకరంద, బిందు సందోహపాన మద బంభర డింభ శుంభ త్సంగిత మాధురీ శ్రవణాసక్తచిత్త సమాగతైణ కిశోరంబులును తద్వైణకిశోర విశాల చంచలదృగంచల సంభూత హాశ్చర్య రసమహార్ణవ తరంగిత రంగిత కరుణాప్లవస్థిత వనదేవతా వితానంబును, తద్వనదేవతా కనత్కనక కుంభసదృశ మాంసల స్తనయుగ్మలావణ్య వీక్షణమాత్ర వ్రీడీకృత కరిణీనికరంబును, తత్కరిణీనికర సముద్యత్కర కంపితరసాల రసారుహంబులును, తద్రసాలరసారుహ పతితమహా రుచికరఫలవితానభుజ్యమానసంతోషిత వనసంచార శబరవనితా సందోహంబై వెలుంగు నీయారామంబు నందనంబును గేలిసేయుటకు సందియంబే సంతోషించితి. (అనిన కీరవాణి సంతోషంబున)

కీ—కం. మెచ్చితివీవనరాజం
బచ్చుగదోహదముసల్ప • వైతివిక్రామ్మా

మి—కం. మచ్చికతోనదిదెల్పిన
మెచ్చుచుసల్పెదనుమనకు • మేలుగదమ్మా. 28

(అనిన ప్రతివృక్షంబును జూపించుచు)

కీ—సీ. ఇదియశోకముదీని • పదతాడనముసేయు
మిదివకుళంబు మే • లొదవనుమియు
మిదికురువకముసీ • వెనసికౌగిలిగొను
మిదితిలకంబిందు • వదనచూడు
మిదియెమాకందమి • య్యెడకరంబుననుట్టు
మిదికర్ణికారమిం • పెనయఁజేయు
మిదియెవావిల ముఖా • హీనవాయువుఁగవ్వు
మిదియె నమేరు మో • మెత్తినవ్వు

గీ. ఇదిగొ సంపెంగ ముఖరాగ - మెలమి నీయు
మిదె ప్రియాళువు సంగీత * మిచ్చెఁ బాడు
మీవిధంబునఁ బుష్పించు * నీకుజంబు
లట్టుగాకున్నఁ బుష్పించ * వదినిజంబు. 24

(అనివలుకు చెలివలుకులకు మొలకనవ్వు లొలుక)

మి—కప్పురగంధి! నీచెప్పినచొప్పున చేసితివి. నీవన్నమాట లన్నియు వన్నె పెట్టినట్టు జరుగుచున్నయవి నావెంట నంటిరమ్మా. నెచ్చెలీ! యిప్పుడు విచ్చలవిడిపూసిన పచ్చపువ్వుల గోరంట దంట కొల్లగా నల్లుకొని తరణి కిరణంబుల జొరనీక చల్లగాడ్పుల కిరవై యుల్లసిల్లు యీమల్లెపొదలలో నుల్లంబులు రంజిల్ల సల్లాపంబు లాడుచు కంటకింపైన నీటుకాంత్రతో బోటులు వాటంబుగా కూటంబులో నిప్పుడు కాహో యెంతవీలుగా నున్నదో కన్నులారజూచితివా? యిది యట్లుండనిమ్ము. మనకు అంగట జెలంగు సంపెంగల సొంపు కంటకింపుగాకంటివా ఘుమఘుమను వాసనలెల్లదిక్కుల నల్లుకొని బంగరు రంగును తురంగలించగల సోయగంబుచే నివ్వాటి పువ్వులు కొల్లగా శోభిల్లుచున్నయవి. ఇట్టి పసగల కుసుమంబుల దంట కొక్కతుమ్మెదయైన మతిమఱచియైనం జేరదు కదా. నిండుజవ్వనంబున గండుమీలు నాయండకా పుండరీకాక్షుం డరుదెంచని చందం బిందు గన్పించుచున్నయది. అక్కా నాకొక్కరుతో వైరికదా. ఇదిపోనిమ్ము. ఈపన్నీరుకాలువ దాటిపోదము రమ్మా. తొయ్యలీ! యీతియ్యమామిడిచెట్టుకొమ్మలసందున పసందుగానుండి మెండుగా పండిన పండులను తనచంచుపుటంబుతో చించిరసవిసరంబు పసమీర గ్రోలి తనచెంతనున్న కాంతకందించుచున్న యీశుకరాజంబును చక్కగాజూచితివే! యేమిహాశ్చర్యము! యెక్కడచూచినా స్త్రీపురుషుల కన్యోన్యదాంపత్యంబులే కన్పించుచున్నయవి యిదిచాలించుము. చల్లని నీరంబులు వెల్లువలై పారుచున్న నాసరసిచెంత నొక్కవింత గన్పించుచున్నయది. చె

చ్చెరపోదమురమ్మ. చూడు-చూడు. చేమంతి పూబంతులు
రెండుచేలికిచ్చి హెచ్చిన మచ్చికతో నొక్కచెంచుకోడెకాడొక్క
చక్కెరబొమ్మనుగట్టిగా బట్టుకొని నీచెక్కుటద్దంబులొక్కసారి
నొక్కనిమ్మని మ్రొక్కిన నాటక్కులాడిగిరక్కున మరలిపోవుచు
న్నయది. అది రతిపరిశ్రమ మెఱుగనికన్నియవలె దోచుచున్న
యది. కాకపోయిన యాకలికికంటికింపుగన్పింపకున్న వాడేమా?
లేక మననిద్దరినిచూచినయీముద్దియసిగ్గుచేపోవుచున్నదియో. బో
టీమనకేమైన పాపంబు ప్రాపించునా (అనిన కీరవాణినవ్వుకొనుచు)

కీర— బాలా! నీవెంతబేలవే యీపాలుగంటినేమైనమన మొద్దనిగద్దరిం
చితిమా యేమి. నీపిచ్చిముచ్చటలిక చాలించుము (అనిపశ్చిమదిక్కు
మొగంబై)

మి—కలకంఠకంఠీ! మనమనేక మధురరసభరితంబులగు ఫలంబు లనుభ
వించితిమి. సుధామధురంబైన చల్లనినీరంబులు గ్రోలితిమి. ఈయా
రామంబుననగలచిత్రంబులెల్ల కన్నులకింపుగా చూచితి మికకొంత
సేపు ఒక్క ఔలర సాలభూజంబుక్రింద నెలరాతితిన్నెయందు కూ
రుచుని పరిశ్రాంతిజెందుదమా తల్లీ. (అందరుపరిక్రమింతురు.)

(రంగము-వనములోనున్న మేడ. సఖీపరివృతయైనమిత్రవింద
ప్రవేశించుచున్నది.)

మి—మదనమాలా! కాంచితివా.

సీ. భానుడలుదెంచునని ప్రేమమెయిమాని వేడ్క
పశ్చిమాశాసతీమణిపరగనెఱ్ఱ
పట్టుచీరెనుదాల్చినపగిదిచూడ
సంజకెంజాయదోచె నొచ్ఛాయగలిని. 25

ఆ. ఆచీరపనికిరాదని
దాచివెసన్నల్లుకోకదాల్చినగతిమా
డాచానకటికిచీకటు
లీచతురాశలమెలంగె హెచ్చుగపైపై. 26

కం: నిక్కముగ గగనచారులు
చక్కగదీపంబులిడినచందంబున నే
డక్కాచూడవెమింటను
జుక్కలుకన్పట్టెచూడచూడఁగనింపై.

చంద్రోదయవర్ణన.

సీ. హరికిమ్రొక్కెడిశచీతరుణివెల్గించిన
దీపించుకర్పూరదీపమేమొ
పూనిజయంతుడొప్పగభార్యవెసచూడ
మొనసిచూపించెడిముకురమేమొ
తమ్ముడుచూడకందర్పుడొయ్యనగట్టి
వంపినముత్యాలబంతియేమొ
యమరులు తమజయంబమరఁదెల్పఁగవేడ్కఁ
గట్టించినట్టి జేగంటయేమొ
గీ. పౌరవల్లభకంఠస్థహారమందు
బరగుచున్నట్టివజ్రాలపతకమేమొ
పైజయంతమునందు దుర్వారగతిని
వలరుగోమేధికపు గడియారమేమొ.

(అని కొంతసేపు వితర్కించి గట్టిగా)

సీ. కర్పూరదీపంబుగాదిది వెలుంగుపై
వెలయజక్కవకవవిప్పఁజొచ్చె
పరపుగాముత్యాలబంతిగాదిప్రభ
పొడగన్నవెన్నెలపులుగులెచ్చె
ఖచరులమీటిజేగంటగాదికాంతి
చూచినపద్మములొంపునిచ్చె
క్రమదర్పణఫలకంబుగాదిరుచి
గాంచినకల్వలగములుమెచ్చె.

గీ. సన్న సన్నని వెన్నెలల్లాన్ని గనమ్మ
చూడచూడగ వలిగాడ్పు సోకెనమ్మ
మగుచ చుక్కలు పైపైన సమసెనమ్మ
పేర్మిగనవమ్మ యిది చంద్రబింబ మమ్మ. 29

(అనితచ్చంద్రాగమంబున కానందభరితాంతఃకరణయై కొంత సేపూరకుండి)

ఓ మదనమాలా! ఓకీరవాణీ! గండుమీరెడి యీపండువెన్నెల జగదండంబు నిండికొని కాంతిమంతంబై యున్నదను సంతోషంబు నామంతనంబున కింతయైన లేదుగదా! మీకందరి కెట్లు లున్న దియో యెండకాలంబున పండునిప్పుల దండగూరుచుండ నెట్లుండునో యీ చంద్రుని చంద్రికాహారంబు నామేనికంత యుష్ణంబు చేయుచున్న యది. నాకీబాధసోకకుండ నీకల్వల తేదును వేడుకొనుచున్నదాన. (అని ప్రకాశముగా)

క. చల్లని లేడవు నీదగు
చెల్లెలు కల్కులనొసంగు క్షితినందరికి
న్నొల్లగ నీబావయు వెను
ఖల్లిదుడు భవద్గురుండు పాల్కడలిగదే. 30

ఇట్టి నీవు నాయట్టిపట్టిని రట్టుపెట్టనాయమా (అని వేడుకొని ననంతకంతకు కిరణప్రసారణం బెక్కుడైన తీవ్రకోపానలంబు దరికొల్పుచు,) శీతకరణా! యిక నీగర్వభంగం బగునట్లుగట్టి తిట్టుల తిట్టెద చూడరా (అని బిగ్గరగా)

సీ. పగలెల్లదాగి దొంగగతి తేడిరుగాడు
ముచ్చ నీయెదపైన మచ్చవుట్ట
సొంపుగా మిత్రుని చూడలేకనలంగు
దైన్యాత్మ నీకళల్ దరగిపోను
చదువు చెప్పినవాని ముదితను చేకొన్న
పావిలేనట్టి నికిన్నా ముబట్టు

మొదటిచెల్లెలితావుఁముకుళింపఁజేసిన
ఖలనీకుపాండురోగంబుపుట్టి
గీ. పుట్టినింటినిబొంగించిపారలసేయు
కష్టజాతివిసీజగిరికాఱుచుండ
విసవియోగులపై బండఁవేయుచుండ
కందదాయనునీకండకుచందురుండ. 31

క. తరుణుల బాధింతురయో
పురుషులకై సిగ్గులేకపొల్పుగనీవా
మరుడాయుష్మంతులరై
హరిహరిపాపులకునాయువధికముగాదే.

ఉ. మునుపలదక్షయాగమునఁముఖ్యతదక్షునిపక్షమైమదం 32
బునవడివీరభద్రునితోఁబోరిననిన్నాగివాముపాదఘు
ట్టనసలయించెనప్పుడుతఁటాలునబారితివారమాదృశాం
గనలగలంచకోరిచెడుఁగాయిదిబంటుతనంబెరాజుకా. 33

(అనియనేక విధంబుల దూరిచెలులగనుంగొని) ఇక్కరాతుం డుక్కుమిగిలి తిట్టినమొండివడి పండువెన్నెలల నలయింపుచున్నవాడి క నేనోర్వజాల. (అని మూర్ఛమునింగిన కీరవాణిమదనమాలంజూచి.)

కీ—క. వనజాస్త్రిని బారికిజ
వ్వనిగుండినగాదెమనమునవనముకురాక
ల్వనజాక్షినిచటనటువలె
వనజారినలంచసాగెవనములయిక౯. 34

(అనినమదనమాలయోచించి)

మ—అక్కా ఈచక్కరబొమ్మను శీతోపచారంబుల మూర్ఛదేర్చి యింటికిచేర్చి యీముచ్చటలామచ్చెకంటితల్లికి నన్నలకు దెల్పి శీఘ్రకాలంబులో స్వయంవరంబు జరుగునట్లు సేయుట యుచిత మైనట్లు నాకు తోఁచుచున్నయది. నీచిత్తం బెట్లున్నదో యోచిం

చుము. లేనిచో నీతోయజానన కాయజ తోయజారులబారులచే డస్సినపిదప మనమేమి సేయఁగలవారము. (అనిన)

శేర — మదనమాలా ! నీయోచనయోచింపతగినదే.

(అనిమూర్చదీర్చి, అందరు నిష్క్రమింతురు.)

తృతీయాంకము సంపూర్ణము.




శ్రీచెన్నకేశవసహాయము.

మిత్రవిందాపరిణయనాటకము.

చతుర్థాంకము

(రంగము-విందుఁడు-అనువిందుఁడు-మంత్రి.)



నర్మసచివ! ఇటురమ్ము.

మం—రాజకుమారా! వచ్చియున్నవాఁడనేలవేమి,

విం—క. మామిత్రవిందకాశ్రిత
రామకువరుసన్స్వయంవరముసేయుమటం
చాముని పతి సెప్పినమున
మేమియొనర్పకనునుంటిమిందాకనొగిన్.

కావున మంచిముహూర్తంబు విచారించి చెప్పుటకు మనపురోహితశిఖామణియైన గర్గమహాముని నా్రవింపుమా.

మం—చిత్తమాలాగే పిలిపించుచున్నవాఁడ, (అంత గర్గుండరుదెంచి ద్వారపాలకుఁజూచి)

గర్గు—ఒరీ! నీవెవ్వండవు నేను వచ్చియున్నానని మీరాజుగారితో చెప్పుమురా?

(అనిన వాఁడులోపలికిపోయి)

ద్వా—ఓరి! నీవెవ్వఁడవు నేను వచ్చియున్నానని మీరాజుగారితో చెప్పుమురా? (అనినరాజునవ్వుచు)

విం—ఛీ! ఛీ! పిచ్చివిధవా! వచ్చియురానిమాటలు మాట్లాడకుపో.
(అంతవాఁడరుదెంచి గర్గునిఁజూచి.)

ద్వా—ఛీ! ఛీ! పిచ్చివిధవా! వచ్చిరాని మాటలు మాట్లాడకు పో.
అని అన్నాడయ్యా స్వామి!

(అనిన వానిజ్జూచి)

గ—అట్టాగాదురా శంతా! ఆయన వచ్చియున్నాడని అనరా.
[అనిన ద్వారపాలకుడిట్లనగా రాజు కోపోద్దీపితమానసుండై.]

విం—ఛా! దుష్టమానసా! చెంపలు వేయించెదవెళ్ళిపో. మళ్ళావచ్చితి
వేని నీమచ్చమాపెద (అనిన వాడువచ్చి అదియేఅనును)

గ—ఈమాటువెళ్లి మీపౌరోహితుండగు గర్గుండు వచ్చినాడనిచెప్పు
మురా (అనినచని వాడట్లుచెప్పును)

విం—శీఘ్రముగారమ్మనుమని చెప్పుమురా (ప్రవేశించును)
విప్రవర్యా పదివేలవందనంబులు కల్యాణు, కల్యాణు. ఈమ
ణిసింహాసనమందధిష్టించుడి (కూర్చుండిపిమ్మట)

గ—రాజన్యశేఖరా! మీరునన్ను రావించినకారణంబేమో సెలవివ్వు
డు (అనినహాసన్ముఖుండై)

విం—గీ. పొందుమీరగమామిత్రకోవిందకిపుడు
పరిణయమొనర్పగనుస్వయంవరముసేయు
బూనినారముశుభకరంబైనయొక్క
లగ్నమునుచూచిచెప్పుమీకలలితచరిత. 2

(అనిననాబ్రాహ్మణుండు హాస్యరసంబు చూపించదలంచి)

గ—రాజా మేముక్రొత్తగా గుద్దలించిన పంచాంగశ్రవణ శ్లోకంబుసా
వధాన చిత్తుడవై వినుము, (అని పంచాంగము చేత పుచ్చుకొని
బిగ్గరగా)

శ్లో॥ శ్రీకల్యాణగుణావహం రిపుహతం దుస్స్వప్న దోషాధికం।
గంగాస్నానవిశేష పుణ్యహననం గోదానఫంగం నృణాం।
ఆయుర్భంగమముత్తమం సుచిహతం సంతాన సంపర్ధరం।
నానాసుగ్కృతసాధనం సముచితం పంచాంగ మాకర్ణ్యతాం॥

అద్యరాత్రి తిధిశ్రుణుత రంగసాని... ......గడబడ నామ సంవత్సర దారితలమాసంబున నింద్రియపక్షంబున నేడు ద్వాదశాంగుళ ...... వారం కంఠాభరణ నక్షత్రం దుర్మదయోగం బాలకరణం. ఈరోజున పన్నెండుగడియలరాత్రికి ... ... ఘార్జం తెల్లగా వెళ్ళిపోచుంది మహాప్రభో ! (అనిన రాజు ముసిముసి నగవులునగవుచు)

విం—గురుశిఖామణి! మీరిక హాస్యరసంబుమాని శాంతరసంబుగైకొని మేమడిగిన ప్రశ్నకును త్తరంబొసంగవలయును. మహాత్మా! (అనిన సంతోషి తస్వాంతుండై)

గర్గు—అట్లాగే చెప్పు చున్నాను. రాజేంద్ర!

గీ. సరవి రేవటిమాఘమాసంబునందు
శుక్లపక్షంబునను మది సొంపుమీర
దశమిగురువారమున మహా దాత్తగతిని
నొక్కలగ్నంబు సఫలమై యున్న దయ్య. 3

ఈలగ్నంబున మీరాకార్యం బొనర్చితిరేని చక్కగా నిర్వర్తిల్లు. రాజచంద్ర! (అనిన సంతోషించి మంత్రిమొగంబుచూచి.)

విం—వర్మసచివా! యీధరానుర శిఖామణికి అనర్ఘ్యవస్త్రభూషణతాంబూలాదికంబు లిప్పించి వీడ్కొల్పుము. అంగవంగకళింగ కాశ్మీర కురు కరూశ ద్రవిడాంధ్రదేశ ప్రముఖ చప్పన్న దేశాధినాధులకు ఈవార్త శుభలేఖలమూలముగా తెలియపరుచుము. లగ్నకాలంబు వరకేవిధమయిన లోపములు లేకుండునట్లు అన్ని కార్యంబులొనర్పుము. మన నగరంబుశృంగారింపం బనివాండ్రనియమించుము.

మం—భవదాజ్ఞాను సారంబుగా భూసురోత్తమున కన్ని విధంబుల సంతోషపెట్టి పంపినాడ. తక్కినవన్నియు క్రమక్రమంబుగా సిద్ధపరుచుచున్నవాడ.

(అందరు నిష్క్రమింతురు.)

రంగము—భర్మహర్మ్యము.

(మిత్రవింద ససఖీకయై ప్రవేశించి, చిత్తభాయత్త
చిత్తయై తత్తరంబున.)

14 జంఝూటి-రూపకము.

మరచిపోతివా కృష్ణా—కృష్ణా కృష్ణా నన్ను
కలువ్రుదీరనీదు సోయగంబుగాంచనైతిహా।
నెరకౌగిటనుండితివను-బిరుసుననేమోసపోతి మ॥
ఇచ్చకములు చేసినా—కేమోయేమో యేమో చెప్పి।
పిచ్చిదానిచేసికూరి-మెచ్చజేసితాహా।
మచ్చికచేపయ్యెదముడి-విచ్చిననలముచ్చటలు మ॥
పెదవికొసనియలాని-యానియానిమెచ్చి।
సదమలాంగినిన్ను బాయ-జాలనంటివాహా మ॥
ముదమొదవగకందర్పుని-కదనంబుననేలపదది।
ధరణిచోల్లేరుపాల-పాలపాలశౌరి।
కరుణతాడేపల్లిలక్ష్మీ-నరసింహరాయావన।
శరణంటినిసరసిజముల-నిరసించెడిచరణములకు మ॥

(అను వాక్యంబులు విని వెరగంది కీరవాణి మదనమాలలు లేచి
చెలి—తల్లీ! రాజపుత్రీ! నీకొదవినమదనజ్వరంబును చంద్రశైత్యంబును
పోగొట్టియుంటిమే. తిరిగి కృష్ణపై త్యోద్రేకంబు గలిగినట్లు తో
చుచున్నయది. ఏమి కారణంబు చెప్పు మొప్పులకుప్పా అనిన
తలయెత్తి చూచి మహాదైన్యంబున)

మి—ఉ. ఏమని చెప్పుదాన తరళేక్షణలార! మదీయమానసం
బామురవైరియందు ప్రియమారగడిందెను మేనుమాత్రమి
చ్చోమిముబాయకున్నయది-సొంపుగ నేనుగమ్రింగు వెల్లపం
డై మనియున్నదంచు నెద-లందుల నమ్మకుడమ్మ మీరికన్. 4

(ఆత్మగతంబున)

15 నాటకురంజిరాగం-రూపకం

మరచినామరపురావుగా—పగకానివగలు॥
కరువుదీరమోవిపాన-కంబుగ్రోలిచవులకలరి।
చెరుకురసంబాకలెక్క—యే—చెలియనిపలికినపలుకులు మఱ॥
నడుముక్రిందయెడమచెయ్యి-నాణెముగనుజొనిపియెత్తి
యొడలెల్లనునొడలిపయిన్యడ-కౌగిలిగొనుదుడుకులు మఱ॥
కప్పురంపువిడెమువంట-గట్టిగానుబట్టినన్ను
చప్పనమునివంటనుగొను-మిప్పుడనెడుపలుకులన్ని మఱ॥
లలిదలిర్చ తాడేపల్లిలక్ష్మి-నారసింహరాయు
నలరించెడుచొల్లేర్పుర-బలజాక్షునిబలు నేర్పులు మఱ॥

(అనికీరవాణిమదనమాలలగనుంగొని)

సీ. రాడుగానాయీడుఁవాడుగాదయవీడి
నాడుగానాయమేఁచూడవమ్మ

(అనినమదనమాలయాంజలిపట్టి)

మ—ఎందుకేచెలివానిఁబొందుకేగదదీని
మందుకేయోచించుఁచుందునమ్మ
మి—పోదుగావిడనాడఁరాదుగాయీకూర్మి
లేదుగాప్రియమునాఁమీదకొమ్మ

(అంతకీరవాణి తేనెలొలుకుపలుకులతో)

కీ—కందకేమదిభీతిఁజెందకేమరుబారి
గుందకేధైర్యంబుఁజెందవమ్మ
మి—గీ. మానవచ్చునెయనుభవఁమైనకతల
మ—మానుటాకయుబ్రమే వెఱ్ఱిఁదానవమ్మ
మి—పోయివచ్చెడివారెవ్వఁరేయుచటికి
కీ—పంపవేపోయివచ్చెదఁపైడిబొమ్మ. 5

చికురనిందితషట్పదబృంద ! మిత్రవింద ! నీడెందంబున నెందు
కు సందియంబు. నీయిష్టంబుకష్టంబనకస్పష్టంబుగా చేసెద. చెప్పదగి

నమాటలు చెప్పిన నిప్పుడే పోయెద. నామాట ముమ్మాటికి నమ్ముం.

(అనిన చిలుకపల్కులవ్వుచు కీరవాణింజూచి)

మి—సీ. కనుమూసిననుచూచి♦ననుసేదుసోయగం
బున్నతగతితోఁచుఁచున్న దనుమి
తనుమానిననుకాని♦పనిబూని పెరవాని
కోమలికలనైన♦గోరదనుమి
తనయన్నలనుమన్న♦ననుగోరితనవూన్కి
తెలియగానూచన♦తెలిపెననుమి
సిరిపట్టిపరవెట్టి♦నరుచిరబాణము
ల్వేయుగాచెలినిల్వ♦దాయెననుమి

గీ. యలుకలొలుకగకలకల♦బలుకుచున్న
చిలుకపలుకులకలకల♦కులికెననుమి
ఝుమ్మఝుమ్మనుభసలగా♦నమ్మవకును
కొమ్మకిమ్మగతలద్రిమ్మ♦గ్రమ్మెననుమి. 6

ఉ. రమ్మనుపుష్పబాణికికరమ్మనురాగముకల్గనీపయి
నైమ్మనురుక్మిణీసతివకలె న్ననుపందగుమాశుభాంగినీ
సొమ్మనుకొమ్మగాదొకరికిసొమ్మనువేడుకతోడనీవ్రగై
కొమ్మనుపైడిబొమ్మయనుకొమ్మనుకృష్ణునితోడనెచ్చెలీ. 7

చ. దరమనుమాశుభాంగికిముకుందంబలరించెడికందరంబునుం
దరమనుమాపసిండికినికతళ్కులొసంగెడిమేనికివికా
వరమనుమాచనుంగవకుకవారిజలోచనరేపెనాస్వయం
వరమనుమాజనార్దనునికవాసిగతోడ్కొనివేగరాసుమా. 8

(అనిచెప్పి నిరుపమాలంకార సర్వావయవయై తనశృంగారం బంత యొక్కదర్పణపటంబునం దాకర్షింపచేయించి యదికీరవాణి కరంబునకు కరంబుగానొసంగి ప్రకాశముగా.)

16 శ్రీరాగం-రూపకం.

పోయిరావె బాలికామణీ। హారికదకు నేడు॥ పో॥
నాయుదంతమంత జెప్పి తోయజాక్షుని యెడకును బోయికతే॥ పో॥
నిన్ను నమ్మియున్నదానను। నామనమునందు నీ॥ ని॥
కన్నెపాయ మెల్లసొగసుగా నొనర్చి। వెన్నునకే జన్నెకడితి॥ పో॥
ఒంటిగాంచి మాటలాడవే। గోపాలుతోడ నొంటి॥
కొంటెలైనయుచటి వాలుగంటులకట। వింటేబల్తంటాయిక॥ పో॥
ధారుణిచోళ్లేరుపురమున। విహారించుచుండి॥
నారితాడేపల్లి లక్ష్మీనారసింహరాయావనుడేలును నిను॥ పోయి॥

కేశాశితజితనీరదశ్రేణీ! కీరవాణీ! నాసంగతినీ వెఱింగినదే కదా! మొట్టమొదట పటంబు ముందటబెట్టి కనిపెట్టి మాటలాడుము. స్వయంవరంబునకు దప్పక రమ్మనుము. రానట్టయితే నీరాచపట్టి సిరివట్టి బెట్టేయునలరంప కట్టియలుగుట్టుచెడగొట్టు. మట్టుమీఱినవగల సెగల న్బొగలి నగుబాటుజెందునని ముకుందునితో చెప్పి యొప్పించుకొనిరమ్ము. వచ్చుచో యావట ఫలాధరుని పటంబు దెమ్ము. శుభమ్మన బొమ్ము (అని రెండుమూడడుగుల కొలంది సాగనంపును.)

(అందరు నిష్క్రమింతురు.)

రంగము—ద్వారకాపురంబు శ్రీకృష్ణకోట్టు.

కృ—(కోరమీసంబులు వడవేయుచు) ఆపదుద్ధరౌన్నత్య! యుద్ధవామాత్య!

మం—చిత్తము నందితసనక సనందన నందనందన!

17 జంఝూటిరాగం—రూపకం.

కృ—మంత్రిసత్తమా! తెలియంగబల్కు। మంత్రి॥
తంత్రములనుసేయుచుభువి దానవులు జెలంగవారి।
మంత్రంబులువినిశితశర మంత్రంబులగూల్చెదవడి॥ మంత్రి॥

మం——నందనందనా చేసెదనుమనవి। నం॥

ఇందిరేశదనుజుడొక్క-డేని-యుద్ధరాస్థలంబు।

నందునగాన్పించరుయే-సందునడాగిరో తెలియదు॥ నం॥

కృ——భటులువచ్చిరే మనమంపినట్టి॥ భటు॥

దిటవుమీకగానునరుడు-నిటలనేత్రుగూర్చితపము।

పటుగతితోనొనరించియు-పాశుపతాస్త్రముగొనెనట॥ మంత్రి॥

మం——నిజముదేవరా మీఅన్నవార్త॥ నిజ॥

విజయుపూన్కి దీరకున్నె-విస్ఫురత్కృపాఫలంబు

భుజియించినకరుణించక-పోనే శంకరుడైనను॥ నం॥

కృష్ణ——ఊరులెల్లను సుఖమున్నవారే॥ ఊ॥

పౌరులెవ్వరైన దుష్ట-బాధజెంది యుందురుగద

కారుణ్యమనంబుల మన-వారలు వర్తింతురుగద॥ మంత్రి॥

మం——ధరణివొల్లేరు పురపాలుడగుచు॥ ధర॥

వడుసతాడేపల్లి లక్ష్మీ-నరసింహ రాయాగ్రగణ్యు

సిరులొసగుచు రక్షించెడి-ధరణీజపుని బోలినశ్రీ॥ నంద॥

సీ. పాపిపూతనమున్నె♦ప్రాణముల్వడిపోయె
మదతృణావర్తుండు♦మాయమాయె
శకటాసురుండుభా♦స్వద్రీతినిద్రించె
కడుబావుకొంగర♦క్కసుడుగాంచె
కంసభూపతితమ♦గమునుండిపడిచచ్చె
చాణూరుడాయుమ్మ♦స్థలముసొచ్చె
యవనుండు మదమున♦దవిలినేలకుగూలె
క్షితిజరాసంధుండు♦వెతలదూలె.

గీ. దుష్టసంఘముభవదీయ♦ముష్టిహతుల
ద్రెళ్ళిపోయినకతమున♦దేవమర్త్య
రాష్ట్రజనులెల్లహాయిగా♦రాత్రిబగలు
సౌఖ్యములదేలుచున్నారు♦చక్రధరణ.

నిర్వక్రపరాక్రమ నిర్దళిత దుష్టరాజచక్రుండవై ప్రకాశించుభ
వ్యదక్షిణీయంబగుచున్న రాష్ట్రింబెల్లనుల్లసిత సర్వసౌఖ్యలీనంబై యు
న్నయది. శౌర్యౌదార్య ధైర్యగాంభీర్య ధుర్యుండవగు నిన్నింతవాడ
వని స్తోత్రంబుసేయుటకు పాత్రుండ నేభక్తపక్షపంకజాక్ష!

(అనిన సంతోషిత స్వాంతుండై కోరమీసంబులు వడవే
యుచు)

కృష్ణు—ప్రస్తుతకరణీయంబులగు కార్యంబు లెవ్వియు లేవుగదా.

మం—చి త్తము. విచారించిచూచిన నేమియుకనుపించియుండలేదు.

కృ—చం. కుడితొడచేయి లోచనముకోఁకుఁచతరీతి చలించుచున్నది
ఎడనెదలోన వేడుకలు హెచ్చగజొచ్చెను రుక్మిణిన్మదం
బడరగ బెండ్లియాడుతరికైనగతిన్గనుపించెనాకు నే
ర్పడవివరించునీమదిలోఁబగయోచన చేసిమిత్రుడా. 10

మ—సంరక్షిత కృష్ణా! శ్రీకృష్ణా! భవదమృత మధురవాక్యంబులీ
సేవకునకు కర్ణానందంబులు చేయుచున్నవి. కొద్దికాలంబులో
నొక ముద్దియ నీముద్దరాలగు నట్టుకను వట్టుచున్నయది. ఇందు
కెందును సందియము లేదు. దక్షిణనాయకుండవై ప్రకాశించు
నీకెందరుసుందరులైనం గొదువగానే యుందురు. దేవా!

(అని అందరు నిష్క్రమింతురు)

రంగము-కృష్ణుండు కీరవాణి.

(కీరవాణి భయభక్తియుక్తిచే తన్కృష్ణు యొక్క పటంబు
వారిముందటనెట్టి చేతులుజోడించి)

సీ. జోహారులవెనీకు బాహాబలోద్ధూత
భువనవిక్రమోద్దీపకంసభూప
దండంబులవెనీకు ధారాధరోపమ
భాసురతరశీలభర్మచేల
జోతలివ్వెనీకు సుందరాపహసిత
కందర్పశతరూపకర్మచాప

మొక్కులివ్వె శుకముని జన సంతాన
సన్నుతగుణజాల సత్యశీల

గీ. వందనంబులు సద్భావ వాసుదేవ
శరణులివె హీరకోటీర శౌర్యసార
నతులొనర్చెద లక్షదుర్మతవిపక్ష
కోటి యభివాదనములయ్య గోనికాయ. 11

కృ—శీఘ్రమేవ భవదిష్టార్థసిద్ధిరస్తు. (అని తదీయలావణ్యంబున కతి కుతుకాయత్తచిత్తుండై నవ్వు మొగంబుతో)

మ. సకియా యెవ్వరిదాన వెందుకొఱకై చాతుర్యము ప్పార భ
ర్మకళాపద్యుతి తోడ వచ్చితివి లోకం బైననీ యాపుమ
చ్చిక చేగాంచిన మోహము న్వెనగొనెన్ జెల్వొప్పగా చెప్పు త
ప్పక నాతోడ భయంబు మాని యువతీ భాస్వన్మరాళీగతీ. 12

(అనిన శౌరి దయార్ద్రదృష్టికి సంతోషించుచు)

కీ—ఆ. పేరు కీరవాణి సారసమృదుపాణి
పటములోన నున్న పడతి మిన్న
సేవ సేయుదాన చెలగి నన్నా చాన
మెచ్చి పంపగాను వచ్చినాను. 13

(అని సమీపించి పటము చేతబట్టుకొని చూపించుచు ప్రకాశముగా)

సీ. ఇదికదా కలలోన గదసి తేనెలబావి
యని చప్పరించిన యట్టి పెదవి
ఇదికదా యెదయెద గడియ కౌగిలిగొని
సరవితో మెచ్చిన చన్నుదోయి
ఇదికదా యెడమ చేయిడి మేటి ముకురంబు
కరణి నున్నదటన్న మరుని యుక్కు
ఇదికదా తమకంబు గదుర గా మేనిపై
వాలి ముదాడు కపోలపాలి

గీ. ఇదిక దాని పెముడివిచ్చి కవదలదీసి
చెలిమితోఁదూలఁద్రోసినకచీఱకొంగు
ఇదిక దానిందుజాబిల్లికనదరఁగొట్టె
నంచుమెచ్చినయీసుంద◆రాంగిమోము. 14

శా. నీమేనత్తకుబుట్టి మోహమెదలో నీమీఁదటన్బెట్టి యీ
నోన్మార్గంగజుబారిగిట్టివిధిసూనుండింపుచేపట్టి యో
భామా నీపతిగట్టియంచుపలుకన్నాభవంబునన్దట్టి మా
రామారత్నముపట్టియున్నదిసుమా ప్రాణంబు సర్వేశ్వరా. 15

(అనిపలుకుపలుకులకు పరమానందంబుజెంది యూపటంబు కరంబునబట్టుకొని తదీయ్యరూప యౌవన విలాసంబులకు మెచ్చికొనుచు తనలో తాను నవ్వుకొనుచు తలయూచుకొనుచు మీసంబులు దువ్వుకొనుచు కీరవాణింజూచి)

కృ—ఆ. తల్లిదండ్రులెవరు తరుణికిపేరెద్ది
యన్నదమ్ములెందరతివయుండు
దేశమెచట దానితేటతెల్లంబుగ
విన్నవింపుమంత వేద్యకాంత. 16

బాలగోపాలా!

కీ—సీ. అధిపనీషేనత్త◆యైనరాజాదేవి
కూతురై యొప్పునే◆కువలయాక్షి
విక్రమశాలులౌ◆విందానువిందుల
తోఁబుట్టువయ్యెనే◆తోయజాస్య
భవదీయమిత్రులై పఱగుపాండవులకు
పినతల్లిబిడ్డయే◆పీతవస్త్ర
వైభవయుగవంతి◆వరపట్టణంబున
జన్మించెనేమహా◆జ్వాలకలాప
గీ. యదియెరదబృందకాంత్యప◆హసితకుంద
సఖిజనానందకచరిత◆సజలకంద

బుధవిహితచ్ఛందవరయానవృషితమంద
మేదురార్చితకుందమామిత్రవింద. 17

(అనుపలుకులు చెవులకు రసాయనంబులై దోప యావటంబు దిక్కు చూచి చూచి) కుంతలాకార మధుకరశ్రేణి! కీరవాణీ!

కృ—మ. తరుణీనాకదివావికిన్దగిన దేతప్పేమిన్నొకటి
ల్గరమర్ధిన్దలలోన దోచినపనుల్గ్రామింపగాబాడియే
సరవిన్దర్పణపృష్టభాగమున భాస్వద్రీతిగన్పట్టునుం
దరరత్నంబులమూట నందుకొనకాంతాయేరికిన్శక్యమే. 18

(అని పలుకు కృష్ణుని యభిప్రాయం బెఱింగి)

18 బేహాగ్ రాగం-ఆదితాళం.

కీ—వినుము దెల్పెద దాని కుల్కు పల్కు-పల్కులను-తేనెలొల్కు॥
కనులతళుకు-బెళుకు చేపలనుచు జెప్పనొప్పునా। నీ।
గనినమారుడనగనెంత మనమున నాశ్చర్యమొంద॥ వి॥
ముక్కు సంపెంగపువ్వునేలు పెద్దముద్దా
ల్చెక్కులద్దాలు ముక్కు-టక్కులాడి కురులు తుమ్మెద
రెక్కలనెకసక్కములాడు-నిక్కుచున్న చనులు పిల్ల
జక్కవలక్రొక్కరించు॥ విను॥
మోము సోమునితో డబోరు-నారు తీరు చీమలబారు
కామినికంధరముదరము-కోమలియానము సమద
సామజముగాను బల-మేమియు లేదు నిజముగ॥ విను॥
పరమదుర్మార్గుల చెండి-చొల్లేరనువురముననుండి
ధరణి తాడేపల్లి లక్ష్మీ-నరసింహరాయాగ్రణికి
సిరులనిచ్చి బ్రోచు సీతా-వరుని బోలినట్టి శౌరి॥ విను॥

సీ. చంద్రచేలంబు భాస్వద్దీప్తి నీకుంటె
చంద్రఫాలంబు మా సతికి లేదె
చక్రంబు నీ కరస్థలి ప్రకాశించితే
చక్రంబు మా చెలి స్తనము కాదె

కంజంబునఁనాభిఁ గామోదమొందితే
కంజంబు మాయింతి గళముకాదె
రంభనీకడఁజేరి రాగంబుపాడితే
రంభ మాసఖిమారు రతిచెలఁగదె

గీ. నీకుఁగలశబ్దవితతి లోకనిక్కముగను
సగముభాగించుకొని యెపూకచానమున్నె
రాకనీకేలతప్పుమా రామకడకు
బాలగోపాల! రాధికాప్రాణలోల. 19

ఉ. కంటికినిద్రలేదు నిను గంటినిముందొకతేయి పూటనా
యింటికివచ్చి పుష్పశరుఁ డేచఁగ నానజనింప జేసి బ
ల్తుంట మెలంగబెట్టితివి ధర్మమె రేపటనా స్వయంవరం
బొంటిగ నందరిన్గెలచి యొప్పఁగ నన్గొనుమన్న దీశ్వరా. 20

ఉ. అందరికంటె నీకుఁ బ్రియురాలైన చెల్విగ దయెట్లటన్న నే
పొందుగమీనయత్తనుకృత్రికనై నకతంబునన్గదా
సుందరరూపయార్గురుని చూచిననుందిగనాడపోకటం
బిందునిభాస్య చెప్పవనిజేకుణరాగదవయ్య మొక్కెదన్. 21

(అని పలుకుపలుకులకు మొలకనవ్వులొలయ నింతలో కం
తుఁడంత లతాంతకుంతంబులేయ నంతకంతకాకాంతపయి మోహం
బెక్క రోరమీసంబులు దువ్వుచు)

కృ——కుంతలనిందితభంభరజాలా! బాలా!

ఉ. వచ్చెద నేస్వయంవరము వారణజూడఁగ నాఁడు దానినే
మెచ్చెద రాజలోకమున మేయఁగ తిన్ని రసించి దానినే
దెచ్చెద నెవ్వరైన మొన జెలి యెదిర్చిరయేని బాణముల్
ల్గ్రుచ్చెద మింటవేలుపులు కోయని యార్వ మదేభగామినీ. 22

ఉ. వద్దను మింక నెమ్మదిని వారిజనేత్రకు చింత తానునా
పద్దను కష్టముల్జరిగెపా యెనుపాయము కేలనాకుదా

ముద్దనునాకు నీవయినికె మోహముమించెను కూర్మినీపయి
న్నద్దనుపోయిరమ్మి కనుకెకంజదళాభ విశాలలోచనీ. 23

ఈపల్కులు నాపల్కులుగాజెప్పి కప్పురగంధికి కంతుసంతాపంబు కొంతయైన శాంతిబఱుపుము. శుభమ్మన బోయిరమ్ము.

(అనితనపటంబొసంగిన)

(అందరు నిష్క్రమింతురు)

చతుర్థాంకము సంపూర్ణము.




శ్రీ చెన్నకేశవసహాయము.

మిత్రవిందాపరిణయనాటకము.

పంచమాంకము.

(మిత్రవింద, కీరవాణీ, ప్రముఖులు ప్రవేశింతురు)



తల్లీమిత్రవిందా! నమస్కరించుచున్నదాన.

మి — నీకు శుభంబగును గాక. (అని సుందరమగు పటంబు ముందరబెట్టిన పటంబు చక్కగా కనుంగొని ముద్దు పెట్టుకొని)

అక్కా! నీయొక్క భక్తిశ్రద్ధానురాగప్రియంబులకే నెంతని సంతోషింతునే. నామనోధనంబు దొంగిలించిన దొంగను నెత్త్రేరంగున పట్టితెచ్చితివే. నీవంటిదాసీలుండ నేలికసానుల కొక్కకొఱంతయైనసుండునా! దీనికి ప్రత్యుపకారంబే నేమియొసంగెద. రమ్మీ. ఒక్కబిగి కౌగిలిచ్చెద. చారువేణీ కీరవాణీ! (అని మోహావేశముఖయై పటంబుచూపుచు)

మి — సీ. ఈతడే మరుబారికియెరుగనినన్జేరి
మోవిపానకమానుకముద్దులాడు
ఈతడే బిగికౌగిలిమ్మని ననులాగి
చెక్కిలికొరికినకౌచెలిమి కాడు
ఈతడే కుచపాళికెనెలమితోడవిరాళి
జేదోయిముట్టినకౌచిన్నవాడు
ఈతడే తొడలంటికౌయిడవుతోడనసంటి
కంబంబులనివానికౌగన్నవాడు

గీ. ఈతఁడే నన్ను వలపించి♦హితవునించి
మనసుగరగించి మెరసినకేమాయకాఁడు
ఈతఁడే నన్ను గనిచాల♦యిచ్చమెచ్చి
హర్ష మొనరించిపోయిన♦యందకాఁడు. 1

క. ఎప్పుడువచ్చెదననుచును
జెప్పెనునీతోడనాఁకుజెప్పవుసుమ్మా

కీ—క. ఇప్పుడుశుభ మేనమ్మా
తప్పకవచ్చునుగదమ్మతథ్యముకొమ్మా. 2

మి—సీ. మెచ్చెనాననుమన♦సిచ్చెనానీతోడ
గలసిమాట్లాడగా♦కంతుమూర్తి
చూచెనాపటముచే♦వీచెనానినుకూరు
చుండగాదానవ♦ఖండనుండు
కప్పెనాకూరిమి♦చెప్పెనాముందటి
ముచ్చటలేమైన♦మునినుతుండు
పట్టెనావంకంబు♦కట్టెనాకంకణం
బెలమివచ్చెదనన్చు♦నిందుముఖుడు

గీ. ఒంటరిగనీకుదొరికెనా♦యింటిలోన
చేడెలెవ్వరునినుకాచి♦చూడకుండ
తోచెనానిక్కమందునా♦ధుండువల్కు
పల్కులన్నియువిరిబోణి♦పద్మపాణి. 3

అక్కా! రేపులేదెల్లుండియొకదా స్వయంవరంబు ప్రవర్తిల్లు
ట, యికనమ్మకమ్ముగా నొక్కకూర్కుపోయెద.

(అని అందరు పరిక్రమించిరి.)

రంగము-అవంతీపురము—గొప్పఅద్దాలమేడ.

(కృష్ణసాత్యకి దుర్యోధన ప్రభృతిరాజులు ప్రవేశింతురు.)

(అనర్ఘ్యరత్న వస్త్రభూషణ మాల్యానులేపనసంయుక్తఁజేసి
నవీనమోహినీదేవి లీలప్రకాశించు మిత్రవింద చేతికి నొక్కకాంచనపు

ష్పమాలనిచ్చి మదనమాల కీరవాణులిరువంకలనలంకరించి స్వయం వరంబున కఱుదెంచిన రాజమండలి కనతిదూరంబున నిలిపిన చక్రధరుం డవ్వ్యామారిఁజూచి పుష్పశరప్రేరితుండై కోరమీసంబులు వడవేయుచు)

కృ-సీ. ఇదిమింటిపైనుండి♦యెందుకో తెగిపడ్డ
తొలకరిమెరుపులో♦తునకయేమొ
యిదిపూలవిల్తుడిం♦పొదవ భార్యకునయి
కఱగిపోసినపైడి♦కడ్డియేమొ
యిదినలకూబరుం♦డెలమిరంభనుమాని
మరలఁగైకొన్న యా♦ప్సరసయేమొ
యిదివసంతుఁడుతన♦యేలికకెంపుగా
బంపినచామంతి♦బంతియేమొ

గీ. యిదిజయంతుఁడు ప్రియమెద♦పొదలపెంచి
యల్కవ్రేదమువిడిచినరా♦చిల్కయేమొ
యిదిఖచరులెల్లముదముల♦వ్రేదలిపొదలి
తెరసడల్చినమోహినీ♦దేవియేమొ. 4

(ఇవ్విధంబున నవ్వనజలోచనుం డతీత మోహావేశ సంచలిత సర్వశరీరుండై, యాసుందరాంగి నజనాంతికంబుగా కన్నులారఁజూచి)

సీ. వలబడ్డజక్కవ♦ల్వాలెనున్నవీచాన
పైటలోవలనున్న♦పాలయిండ్లు
నిండుచందురులోని♦నెరికప్పుచందమీ
యెలనాగమోముపై♦వెలయుబొట్టు
పెనుతాచుపడగవి♦ప్పినరీతిదీసి కీ
జడమీదఁగన్పడు♦బెడగుసొమ్ము
మరుఁడువిండ్లుఁ రెండు♦మఱియెక్కిడినగతి
పొలుచునీలేమ క♦న్బొమలవంక

గీ. తమ్మిపై వ్రాలు తుమ్మెద◆దండుపగిది
నింతి మొగమున వ్రేలాడు◆కుంతలములు
రతికరస్థసుహాముకు◆రద్వయంబు
ఖాతి చెలిచెక్కులందుఁ గ◆న్పడు మెలుగులు. 5

(ఇట్లు తనమనంబున బెనంగొను మోహాతిరేకంబున బొగడుచున్న నింతలో నాసుందరి మందమందయానంబున సుందరీమణుల కై దండలుగొని రాజలోకంబును క్రేగంటంజూచుచు తదీయ రూప యౌవన విలాసంబులం దృణీకరించుచు కీరవాణి మదనమాలల మొగంబుల్గనుంగొని)

మి—చ. ఎవ రెవరీమహీశ్వరు ల◆హీనపరాక్రమశాలులై మహో
త్సవమున నీసభారుచిర◆సౌధమునిండినవార లిప్పుడో
కువలయనేత్రలార! మద◆కుంజరసద్గతులార! మిమ్ము నే
సవినయవృత్తిఁగోరితిని◆చక్కఁగఁదెల్పుఁడి దెల్యనాకొగిఁ. 6

(అనిన నాసుందరీమణు లానందంబున)

కీ—సీ. ఈనృపశేఖరుం◆డిభపురీశ్వరుఁడైన
దుర్యోధనుండు ని◆స్తులయశుండు
తారాకుమారకుం◆డితనిసోదరుఁడు దు
శ్శాసనుండూర్జిత◆శాసనుండు
ఈనుకుమారకుం◆డీనృపపుత్రుండు
లక్షణచరితుండు◆లక్షణుండు
ఈయిన తేజుండ◆హీనవిక్రముఁడైన
కర్ణుండుసద్గుణో◆దీర్ణకుండు.
గీ. ఇతఁడు మాళవదేశంబు◆నేలువాఁడు
ఈమహీశుఁడుకోసల◆భూమివరుఁడు
ఈధరాపతి కాశీశుఁ◆డిభబలుండు
ఇతఁడు సాల్వరసావరుం◆డిందువదన. 7

కీ—సీ. సద్గుణంబులపేటి శతకోటిమన్మథ
సుందరుండితఁడుకృష్ణుండు బాల
హలధరుండీహరి యన్నమహాబలుం
డీమేటిబలరాము డిందువదన
యీశూరుఁడారుక్మిణీశునితమ్ముండు
సాత్యకియనువాఁడు సామజగతి
కంసునిమిత్రుఁడు త్కటవిక్రమాఢ్యుఁడీ
కృతవర్మయననొప్పు కీరవాణి
గీ. వీరుకేకయరాజులు విబుధహితులు
వీరుసృంజయభూపతుల్ వీరవరులు
వీరుకర్ణాటకేశులు విజయయుతులు
వీరుమత్స్యేశసావరుల్ స్మారసాక్షి. ౪

(అనివేర్వేర జూపించిన కొమ్మనిమ్మళముగాఁజూచి తనకంటికి దంటయైనవాని నొక్కరునైనఁగానక క్రొత్తచిత్తజునివలెపొలుచుచున్న వెన్నునిఁజూచుచున్నయెడ కృష్ణుండుపట్టరాని మోహంబున యాదిట్టరిన్నవయదలచి యాత్మగతంబున)

కృ—ఆహా చక్కరచవులధిక్కరించగల యీటక్కులాడి కమ్మనివాతెరనొక్కసారియైన జుఱుక్కుననొక్కి యందుఁగసందులేక తొరుతేనెలజాలునుగ్రోలి చప్పరించనియుప్పులుగాకి నాలుకనాలుకా! వహవ్వా! మెఱుంగుటద్దంబులం దురంగలించు యీకురంగ లోచని గండస్థలంబులు కొండొకసేవు నిండువేడుకతో ముద్దుపెట్టని గద్దరిడు పెదవులు పెదవులా! అబ్బురంపు జక్కవగిబ్బలనుబ్బరంబును దెబ్బనబడఁద్రోయునీబిబ్బోకవతి సిబ్బెంపు గబ్బిగుబ్బల దెబ్బలబడి నిబ్బరించనివాని వక్షమ్ము వక్షమ్మా! షహబాస్ తొగలతెగల వగలనగలచేసి జిగి నెగడుచందురుని యందంబు పసందుసేయుని యీమందయాన సుందరాననంబు చెన్నుమీర కన్నులార జూడలేని కోడెకాని లోచనంబులు లోచనంబులా! బళా! రంగారు బంగారుతీగెల సింగార

మెంతని లడాయించ బడాయిగల యీనాతి చేతులు చేతో
మోదంబులో చేతితోపట్టుకొని గట్టిగామాటలాడని మేటి కరంబులు
కరంబులా! అరే! బెళుకువాలుగల తళుకుల కులుకుగలుగజెలగునీ
కోపనచాపలంబులకు చూపులను నోపికతో నిలుపలేనివాని ధైర్యంబు
ధైర్యంబా! అబ్బబ్బా! గోచరంబైన మోహాస్తంభంబుల నీచంబులు
చేయు నీకర్ణాంతాయత లోచని యూరువులారని మోహంబునతే
రి చూచి మచ్చికచే మెచ్చనివాని మానసంబు మానసంబా! నేనె
విధంబుననైన నీజవ్వనికొరకై యీవసుధావరులతో తప్పులాడి
నైన దక్కించుకొన్నైతినేని నేనుకృష్ణుండనా! పోషితజిష్ణుండనా! (అ
మనవసరంబున నమ్మగువ నగుమొగంబుతో రెండుమూడడుగులిడి
నచో దుశ్శాసన పుత్రుండగు లక్ష్మణుండు చూచి మదనపీడితుం
డై యాత్మగతంబున.)

ల—ఉ. ఇచ్చెదనాకటంచుమును◆నింపుదలిర్పగవిందరాజువా
త్రుచ్చనిజేమిహేతువకొ◆కొమ్మకునేడుస్వయంవరమ్ముతా
నిచ్చదలిర్పనేర్పరిచె◆నీవిధమెల్లనుచిత్రమయ్యెవో!
యిచ్చపలాక్షినన్నువిడి◆యెచ్చటికోజనబూనెచూడగన్. 9

సీ. ఈనారివాతెఱ◆పానకంబౌనని
నాల్కగాదదిమోహ◆పల్కగాని
యీచాన చెక్కులు◆యాచించినొక్కని
పండ్లుకావవిరాతి◆గుండ్లుగాని
యీచెల్వపయ్యెద◆లోచెయ్యిబెట్టని
కరముగాదదిదుఃఖ◆కరముగాని
యీసోమముఖిమేని◆వాసనల్గాంచని
ముక్కుగాదదికొండ◆నక్కగాని

గీ. యెలమితోదీనిసోయగ◆మెన్ననట్టి
నోరుగాదది యొకపట్లు◆కారుగాని

కోడెతనమునదీనితోఁ గూడనట్టి
చెలువుగాదది యొకకొండఁ జెలువగాని. 10

(అని తనమనంబున) నేను నూరక చూచుచున్న నీజోటిదాటి సూటిగా యేనీటుగాని చెట్టబట్టునోగాన దీనిపోనీకపట్టెద. (అని కొంతసేపూరకుండి) ఇందరిలో నీసుందరాంగి పట్టిన నేమిహాని బూనునో! పట్టిననాపట్టులో నీదిట్టరినిలుచునో నిలువదో! నిలవక పెనుగులాడినచో చేడెకుచాలడని కోడెకాండ్రేమైన నవ్వుదురేమో అని యుల్లంబెల్ల తల్లడిల్ల కొంతవడికిధైర్యంబు దెచ్చుకొని) కానిమ్ము చూచుకొంద మిక్కడ మావాండ్రందరుండ నడ్డగించువారెవ్వరని దిగ్గున లేచి కరవాలంబు ఝళిపించుచు త్రోవకడ్డంబై.

19 పురాణభూషణం—ఆదితాళం

పోకుపోకిక్కడనిల్వవెబాలా। దాటి।
పోకడనీకెంతోమేలా॥ పో॥
నీకోరకెయూసించివచ్చియుంటి। నీదు।
షోకెల్లకన్నులఁగనుగొంటి। నీకు।
నాకనుదీటుగానున్నదంటి। యింత।
లోకిబాకుబీకినన్ను డీకొనెమారుఁడు। దయ।
రాకయున్న-పువుకోలాల।
కాకలపాల్గాకయుందునె॥ పో॥

మి—ముట్టకుముట్టకు దూరముండు। నేను।
గట్టిగనుజూచినను మేనుమండు। నన్ను।
కట్టడివను లెందుకు దాటిపోర। యింత।
మిట్టిపాటునీకునాయమూర। రాచ।
పట్టివైతె యీపనినీకుమేర। యిక।
బెట్టుమట్టుబెట్టుకోక తట్టునతొలగుము। తొలగ।
నట్టయితేనాచిన్నన్నచేబట్టితె నీవెట్టవుదువు॥

ల—సుందరి బెదరించితే భయమౌగద|పనిలే।
కుందునె యారకవచ్చినాన|జగ।
త్సుందరి యిందుముఖి కౌగిలియ్యకున్న|మోద।
మొందూని డెందము చెల్వాలమిన్న|సిరు।
వందనము సేతు సేయుమన్న|భేద।
మెందుకింత మందయాన సుందరుఁడగాన|కోర్కె।
లెందుకీసవిందనుమాన మెందుకె నాయందు చాన॥ పోకు॥

మి—రాజులునవ్విన సిగ్గులేదా|ఛీఛీ।
నీజన్మము నేలపాలుగాదా యెల్ల|రాజు।
రాజిత తాడేపల్లిలక్ష్మీనార|సింహా।
రాయనేలు చోళ్లేరుపురవిహార|హారి।
యైజెలగు జానకీశుని గోర|కల్ప।
భూజమగుచు నన్ను బ్రోవడె జోకదలిర్ప|శత్రు।
రాజిచూడ నేగోరిన రాజునె నా రాజు జేసి॥ ముట్టు॥

ఓయి భ్రష్టప్రజ్ఞా! ఈస్వయంవరసభారంగంబున కట్టువదలి నన్ను పట్టవచ్చెద వీరట్టుని కెట్టుపోను. నీవు రాచపట్టి వయినట్టు దోచక యున్నయది దూరముండుము. నీమానప్రాణంబులు దక్కించుకొనుము. (అని రాజలోకంబు వీక్షించి ప్రకాశముగా) ధరాధర తల్లజాలారా! యీయల్లరి మీయెల్లరి యుల్లంబులకు సమ్మతంబే కదా. (అనునంతలో ననువిందుండు మహారోష భీషణాకారంబుతో వచ్చి వరలోని కరవాలంబు కలుక్కున దూసి చెల్లెలినిఁ బిరిందికిన్ద్రొచ్చుకొని వాని నెదిరించి భీకరముగా రౌద్రరసముతో.)

శా. ఎట్లాయిప్పటిపల్కుపల్కితివి యోహీనాత్మ నైగన్నతునీ
పట్టామామకరాస్య బట్టెదువ హా వ్వాయీమహారాజుల
న్నట్టన్నెట్టివు శీర్షభాగమున గర్వంబెక్కె నాకుత్తునీ
కట్టల్లాగవుమానసభాస్థలమున గ్నాప్పన్న సేపేటికిన్.

అ. కన్యక స్వేచ్ఛగా నందరిఁజూచి తనకంటికెవ్వఁడిష్టమైతోఁచునో వా
నినివరియించుటయె స్వయంవరము. దానియర్థం బొక్కింతయైన
నెఱుంగనినీవొక్క రాజపుత్రుడవా! ఛీఛీ! నీమొగంబు చూచుట
పాతకంబునకు హేతువు. ఇట్టినిన్ను గెంటించుటయే మేలు. నీవంటి
తుచ్ఛభూభుజ కుమారులీ సభలోనున్నను బుద్ధిగలిగి వర్తింతురు
గాక. లెమ్ము. (అనెడిమాటలు కర్ణంబుల కశనిఘాతంబులై కోప
దుశ్శాసనుం డాగ్రహోద్వృత్తచిత్తుండై గద్దియపైనుండి దిగ్గునలేచి
కరవాలంబు ఝళిపించుచు)

దు-శా. ఔరా దుర్మతిమత్కుమారకునిసాహంకారతన్మూఢతా
నీరాజత్వముమాపయిన్నెరపెదేనిర్భాగ్య నీవెంతనీ
వీరంబెంతబలంబదెంతక్షమతో బిట్టల్కపుట్టించితిం
కేరీతిన్బ్రతుకంగ జూచెదవు నీకీవేళతోమూడెనే. 12

మ. సకలోర్వీతలనాథమస్తకలసజ్జాంబూనదంచత్కిరీ
టకసద్రత్నమణిప్రభాపటలిచేకడంబైనపాదంబులి
య్యాకలంకాత్ముని పెద్దతండ్రికికదా కయ్యా యయోగ్యతల్దూరచే
సికటా! పిల్లనిధిక్కరించెదవెఛీఛీపాపయజ్ఞానసా. 13

ఓరీ! మత్తచిత్త! చతురుదధివలయితభూచక్రస్థిత రాజాధిరా
జమకుటమణి ప్రభావిరాజమాన చరణద్వయుండగు దుర్యోధన చక్ర
వర్తి సోదరపుత్రుండై వెలంగుచు రంగత్ప్రతాపుండగు నీలక్ష్మణ
కుమారుండీయంబుజాక్షిని నడ్డగించుటయొక్క లెక్కా! యికమాట
ధిక్కరించి మాటాడితివేని నీచెక్కుముక్కు కరుక్కున గోసివేసెద.
హీనశౌర్యా (అని మీఁదుకురుకును, అంతలో కృష్ణప్రేరితుండై కృతవ
ర్మ పుస్తుమీసంబులుశిస్తుగా దువ్వుచు పలుకయు వాలుంగొని గద్ది
యపైనుంచి గబక్కునదూకి దుశ్శాసనునదిసి)

కృత-శా. ఓయీ కౌరవరాజ సోదరమదీయోద్యోగ మీక్షించితే
స్వాయత్తాచర్యముగల్గెనేని యిదెనాపైరమ్ము కాసేపుచే

చేయఁజూచెద నీతనిన్దొరఁగాఁ జిత్రంబె నీపుత్రకుం
డీయోషామణి బట్టనాయమగునే యీభూమిభృత్సత్సభన్. 14

బాగు బాగు స్వయంవరసమయ సభామధ్యంబున న్యాయ విచక్షణం బిసుమంతయైనలేక హరిమధ్యం బట్టిన నీపట్టికి తండ్రినని చెప్పుకొని యుప్పరంబగల నార్చుచున్న నీగొప్పతనంబునకు నేను సిగ్గుపడుచున్నవాఁడ నిక యూరక కూరుచుండుము. లేదేని నాతో వృథావాదంబులేక తారసిల్లుము. (అని నెయ్యిపోసిన భగ్గుభగ్గున మండిపడు అగ్గికితగ్గిన కోపంబుచే కరవాలంబు ఝళిపించుచు దుశ్శాసనుండు సమరోన్ముఖుండై మహారౌద్రరసంబు చిందులుగాఁ

దు—మ. ప్రతివర్షంబున మాకు కప్పములు శుంభద్భక్తి నర్పించు వీ
డతిగర్వంబున మాటలాడవిని యాహాపట్టి వాలార్తునే
కుతలంబందొకడైననాకు నెదురై కోల్పోక ప్రాణంబులు
ద్ధతిజీవించెనె రమ్ము రమ్ము మిక నీదర్పంబు గింజూచెదన్. 15

ఓరీ! శుంతప్రతాప! నీకంఠంబు మత్కరవాలధారచే తీరుతీరుగా తరిగి ఘోరంబగు నీకబంధంబటునిటు కావుకావుమని వాపోవు కాకగృధ్రంబు లనేకవిధంబుల గొనియాడ విందుపెట్టెద. ఎట్టకేనికిఁక బోక దిట్టవై రమ్ము. క్రొవ్వియెవ్వరైన వెరుంగక చివ్వకు న్దారసిల్లెదవ! వీండ్లందఱుం జూడ నీకండ్లకావరంబు కొంచెములో దించెద. భోజకులపాంస! 'అనునంతకు దుర్దాంత కల్పాంత కాకాకుండై మేను వెంచి పండ్లుపటపట కొరుకుచు దుశ్శాసనున్గని యనేకవిధంబులక రవాసివిక్షేపణంబు సేయుచు

ఉ. మత్కృణమొక్కవేళ లపినమానిసినల్పినరీతినిన్ను నే
మత్కటరీతిబట్టినగవెప్పగనల్పెదనెవ్వరడ్డమై
మత్కరవాలధారకసమానగతిన్ధరమిచ్చువారు ఛీ
సత్కులసూతివై యిటుపాసంగనికూతలుకూయజెల్లునే. 16

రాజరాజసోదరుండవయి రాజలోకంబు ఛీయన చేయరాని పనులు చేయుచు కూయరానికూతలు కూయుచు కులపాంసుండవయి

పుట్టిలి వేదినీ గట్టితనంబు చూపించుము అని మీదికిలంఘించి శిరోజం
బులు పట్టబోవునెడ కర్ణుండడ్డమై కరవాలంబెత్తి సాము సేయుచు)

క—చ. నిలునిలు మోరినిన్నుచన • నిత్తునెమాయువరాజు పైకిదో
ర్బలమునననన్ను దాకిమద • పారవిజృంభణశక్తి కోర్చిన
న్గలుగు భవత్ప్రతాపము • గర్వమునంతటిదాక నిన్ను నే
ఛిలుతునెశూరుడంచునిటు • బెట్టుముసీముఖమింక దుర్మతీ. 17

(అని గర్వంబులాడుచు దుశ్శాసనలక్ష్మణ సహితుండై కృత
వర్మ నృష్టి కట్టప్రయత్నించు రాధాపుత్రు దుష్ప్రయత్నంబు గనుం
గొని సాత్యకి గదాదండంబు కేలగ్గొని గద్దియపైనుండి దిగ్గనురికి హే
తివాతంబుతో గల నీతిపాతునకు సాటియైన కర్ణునకడ్డంబై)

సా—మ. చెడుగానీమొగమిట్లు త్రిప్పిగనుదా • సీపుత్రయోకర్ణ! యి
య్యెడనేనున్న దెఱుంగ పూకనులక • య్యెన్నోలు వెన్నుద్దిబ
ల్వడిమద్బాహువునందు గల్గెడిగద • న్వీరుండవై శేనిని
వ్వడొగిన్దాపలచేతబట్టిజనము • ల్వాల్వెందగా త్రిప్పవే. 18

అరే సూతసూతి! దుర్జనవాతి! ఘాతుకుండై జెలంగురంగత్ప
తంగ పుంగవతురంగునకు సోదరుండనై యపక్రపరాక్రమసంతోషిత
శకుంద్రుండై విజయుండనిపేరుజెందిన పాండవమధ్యమునకు ప్రియశిష్యుం
డనై యున్న నన్ను దాకినీశక్తి ప్రకాశింపజేయుము. నేనుండిభోజపతి
న్బోరింతునే! రమ్ము. లేనిచో యుద్ధాస్థానంబునందు నిష్కళమ్ముగా
కూర్చుండుము. ఖండిత ప్రతాప! (అనుమాటలు చెవులకు ములు
కులై దోపసాత్యకిముఖుడై)

క—కం. గొల్లడపాలును పెరుగును
చల్లమ్ముక బ్రతుకకింత • సాహసమేలా
బల్లిదులగు రాజన్యుల
నుల్లంబగలించి బ్రతికి • యుండుట చెనటీ. 19

(అనుమాట లశనిఘాతంబులై కర్ణరంధ్రంబులన్బడిన సాత్యకి
గదసారించుచు)

20 [illegible]—ఆదితాళము.

సాత్యకి—రారపోరుకు నిప్పుడు పారిపోకు దుర్మతి! రారపోరు॥
కౌరవేంద్రుడే దరికోరి నినువర [illegible]
గౌరవింప బిలిచెను॥ రారా॥

క—పోరు నాకొక్క వెంట్రుకగా—[illegible] వాసిన! పోరు॥
వారి [illegible] వలెనన్ను జూచితో [illegible] పోరు॥

సా—ఎంత [illegible] బలము వివరించితి [illegible]॥ [illegible]॥
ఇంతగనాగ [illegible] రా॥

క—అప [illegible] మాటల [illegible]॥ మాట
వాడిగలుగు [illegible]
న [illegible] పోరు॥

సా—గద్దరిమాట [illegible] గద్దరి॥
గద్దననీపిడి [illegible] రారా॥

—ఇలను [illegible] ఇల॥
చెలగు [illegible] నరసింహరాయ
వరము [illegible] పోరు॥

(అని యిట్లిద్దరు న్యోన్యజయ కాంక్షులు [illegible] నిత [illegible] యవిశ్రేషణంబులు సేయుచుందురు)

(వ్యాసమహర్షి ప్రవేశము)

వ్యా—[illegible]హా! యాదవకౌరవ వీరులారా! యింక మీరు [illegible] చాలింపుడు. నామాటలు విని శాంతింపుడు (అను వాక్యంబులందరి కర్ణరంధ్రంబులన్నిటి తమతమ కైదువులు వదలి యమ్మహానుభావునకు మ్రొక్కుదురు (అంత వ్యాసుండు కృష్ణునిట్లని) త్రిజగద్రక్షకా! దుష్టజనశిక్షా! పుండరీకాక్షా! కృష్ణా! పోషిత కృష్ణా! నీవుండియేనా వీరినీపనుల చేయించుట? భవన్మాయాంధకార కూపంబున న్బడి వెడలు మార్గంబు శంకరపంకజాసనుల కుం [illegible]రంబె మహానుభావా! రక్షింపుము రక్షింపుము.

(అనిరాజలోకంబు నిరీక్షించి)

ఉ. ఏతపనీయచేలుఁడు మహేశ్వరసన్నుతుఁడేయదూత్తముం
డేతరణిప్రభామకుటుఁడేనవనీరదచారువిగ్రహుం
డేతులశీవిభూషణుఁడయేసుమసాయకకోటిసుందరుం
డాతఁడశేషుఁడుండు వరుఁడై తగునీముకురాస్యకిప్పుడున్. 20

కానమీరందరానందనందనున కీసుందరిసుందరియై పెంపొందుటకు డెందంబుల నానందింపుఁడు ఇదిబృందారకసందోహంబునకును శంకరవాణీవశంకరులకును హితవై యున్న దిందుకెందును సందియంబు లేదు. (అనునెడమిత్రవింద వధూటికామణి డాసి వ్యాసునకు మ్రొక్కును, ఆసుందరి యందంబుచూచి పారాశరపుత్రుండు నవ్వుకొనుచు)

వ్యా-ఉ. జవ్వనినీదుపాయముకుఁ జక్కఁదనంబుకునీదురీవికిన్
నవ్వుమొగంబుకున్వుషిఁ నాగరికంబుకు మెచ్చినాఁడనీ
కెవ్వనియందుఁ గోర్కె జనియించెనొ నిర్భయ ముప్ప నేఁగినీ
వవ్వరశౌర్యకంఠమునఁ బోయిఁగ నేయుము పుష్పమాలికన్. 21

(అనిన సంతోషిత స్వాంతయైచేతులుజోడించి)

మి-సీ. ఎవ్వాఁడమలక్రొత్తఁపువ్విలుకాఁడునా
గొల్లపిల్లలవయుఁ జెల్లఁగొనియె
నెవ్వాఁడు వరశౌర్యఁ మెనయఁగా నామేన
మామకుఁబట్టియై మలయుచుండె
నెవ్వాఁడు సోయఁగంఁ బింపారఁ జను దెంచి
కలలోన నన్మోహఁ గలితఁ జేసె
నెవ్వాఁడు బలిమిచేఁ నెల్లదుష్టుల జంపి
దృఢశక్తితోడ సత్కీర్తిఁ గాంచె

గీ. నట్టికౌస్తుభమణిహారుఁ నవసుధీరు
జిష్ణుసన్నుతుసుగుణరోచిష్ణుకృష్ణు

కోరియున్న దినాఁ మది । గుణవిధాన
దయఁగనుంగొనుమికపోయి । దండవేతు. 22

(అని నమస్కరించి నిలచియున్న చేడెన్గాంచి)

వ్యా. శీఘ్రమేవ మనోవాంఛాఫలసిద్ధిరస్తు. సుందరీ! యాలస్యం బెందుకు నీయిష్టమ్ము కానిమ్ము. (అనిన చెలులిరుగడలనడవ మందమందయానంబుల స్వనికరంబున న్వేలుంగు కాంచనమాలిక హరికంఠంబున వేసి తలవంచుకొని నిలచియుండును.)

(అందరు నిష్క్రమింతురు)

రంగము—వివాహమంటపము.

(గర్గమహాముని విందానవిందులు కృష్ణసాత్యకి బలరామ కృతవర్మలు మిత్రవిందా మదనమాల కీరవాణులు విధ్యుక్తప్రకారంబున కల్యాణంబొనర్చి సోదరీమణియైన మిత్రవిందను కృష్ణునకొసంగి విందానవిందులు చేతులుజోడించి)

విం—సీ. నిరుపమవిస్ఫుర । త్సరసిజాయత నేత్ర
భైష్మీకళత్ర । శశంభచ్చరిత్ర
పృథుసురభీయుత । బృందాటవీలోల
పాలితామరజాల । నీలనీల
ఘనరుచిజితసూర్య । కౌస్తుభాంచితహార
నవనీతచోర దా । నవవిదార
సుందరతిలక సం । శోభితసులలాట
మానితఖగఘోట । మణికిరీట

గీ. రత్నకుండలయుత । కర్ణ । రమ్యపర్ణ
సూరి సందోహ మందార । తారహీర
విజయవందిత గోవింద । విశ్వతుంద
కేశవాచ్యుత సత్కీర్తి । కృష్ణమూర్తి. 23

చ. పొలుపుగ మీనమామకును । పుత్రుడ నేనిటు లుండ మానిమీ
చెలియలికీ స్వయంవరము । సేయుటతప్పని యెంచబోకుడా

ఖలుఁడు సుయోధనుండు మముఁగారియఁబెట్టు నటంచుయోక్తిపెం
పలరఁగ జేసినారము సుకేధాధర మిమ్మె వరించునంచొగిన్. 24

అని జాంబూనదాంబరాభరణ గజతురగస్యందన భటనటవి
టగాయక పరిహాసకదాస దాసీలనరణంబొసంగి సాగనంపిన అం
దరు నిష్క్రమింతురు.

మంగళహారతి. రాగం. నాదనామక్రియ-ఆదితాళము.

మంగళము హాశౌరి।లోక।మంగళదాయక మంగళవిగ్రహా॥ మంగ॥
రంగాపతంగతురంగపోషితకు-రంగా సదృశఫాల।
మద।భృంగాచికురజాలా।బుధ।సంగక్షేమచేలా,
రణరంగరిపువిఫాల। యంగజాంగభంగలోల॥ మంగ॥
రామానిర్జితభృగురామా।శ్రీకృష్ణబలరామా రాధికాజార।
పరభీమా కంసవిదారా।రవి।ధామాకౌస్తుభహారా।
గోపి।కాముఖపద్మసూర। కామకామశ్యామాకార॥ మంగ॥
నందగోపాలకనందన సనకాసనందనహృదయతోష।
పరి।ష్పందితభక్తదోష।జన। వందితచారుభూష।
కవి।మందారనరకశోషా, మందమందసుందరభాషా॥ మంగ॥
నరతాడెపలిలక్ష్మీ నరసింహారాయేడ్య నరసఖమందహాస।
చొల్లేరు।పురభర్మహర్మ్యవాసా।జానకి।వరనిత్యసత్యోల్లాస।
చాంపేయ।వరపుష్పదివ్యనాసా।మురహారశరనిధిత్రాసా॥ మంగ॥

మంగళహారతి. సురటరాగము-ఆదితాళము.

హారతులివ్వగరారెలక్ష్మీ నారాయణహరికి।
సమాశ్రయ।వారణరిపుహరికి॥
మహాభయ। కారణభవతరికి।
శిరోరుహా।వారవినీలవిదారితబంభర।
నారులార సుకుమారులార।శుభ॥ హార॥
తొగలమగనిజిగి దెగడెడునగు మొగముగలుగు దొరసుండీ।
తనంతట। నెగడు నెపుడుధండి।

శివాదుల। మిగిలెరిపుల చెండి। మహాత్ముఁడు।
ఖగనాయక తురగ-గమనుఁడురుప।
న్నగఫణశయనుం-డగకరిసకుబలు॥ హార॥
శరదాంతర్గతచంచలవలెసిరి। యురమునగలవాఁడు।
చెల్వున।మకునిమీఁజెనాడు। పీతాం।బరముఁదాల్చినాడు
చూడుడు।తరళేందీవర-దళలోచనముల।
తరుణులారకుం-దరదనలార॥ హార॥
పాలుపుగచొల్లేద్భ్వరమున శౌడే।వలినతుల్యలమణిమై।
మహాబుధ। ఫలదసమ్రగణిమై।సదామది।
ఖలనిరసనగుణిమై।ముదంబున।జెలగులక్ష్మీనరసింహరా-
ట్సదననిలయుఁడైన హంకినీలునకిప్పుడు॥ హార॥

క. సాధారణవత్సరమున
పాదుగనాశ్వయుజశుద్ధశివరవిదియను సం
మోదమున మిత్రవింద సు
ధాధరినాటకము పూర్తిశయ య్యెహరికృపఁగా. 25

ఫలశ్రుతి.

క. ఈనాటక మెవరైనను
మానుగఁజదివినసువిస్నశిమతిశ్రాసినచో
మానితగతి చొల్లేరుపు
రీనాథుఁడు ప్రోచుచుంపుశికృపరంజిల్లఁగా. 26

గద్యము.

ఇది శ్రీ మాచెర్ల చెన్నకేశవా క్షీణ కటాక్ష వీక్షణ ప్రవర్ధిత చతుర్విధ కవితావిచిత్ర కాత్యాయనసూత్ర హారితసగోత్ర సూరపరాజగోత్ర రోహిణీశశత్ర సీతారామమంత్రిపుత్ర సుకవిమిత్ర వేంకట రమణ కవికందపత్ర ప్రణీతంబైన మిత్రవిందాపరిణయనాటకంబు సర్వంబు పంచమాంకంబు సంపూర్ణము.

